


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 301 | కర్నూలు | శుక్రవారం నవంబర్28 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




# అమరావతిని అద్భుత రాజధానిగా నిర్మాణం

**భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను మరువలేం**
**అమరావతిలో స్వామి ఆలయానికి చంద్రబాబు శంకుస్థాపన**
**రెండుదశల్లో రూ.260 కోట్లతో నిర్మిస్తామని ప్రకటన**





అమరావతి,నవంబర్27(శ్రీచక్ర) దేవతల రాజధాని అమరావతి అయితే... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం నిర్మించుకుంటున్న రాజధాని అంతలా ఉంటుందని అన్నారు. అన్ని అడ్డంకులు అధిగమించి ముందుకు సాగుతున్నామని అన్నారు. రాజధానిలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు సీఎం చంద్రబాబు గురువారం భూమి పూజ చేశారు. అనంతరం ఓం నమో వేంకటేశాయ అంటూ సీఎం చంద్రబాబు ఉపన్యాసాన్ని ప్రారంభించారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఈ యుగంలో ఏపీలో అవతరించారన్నారు. 2019లో ఆలయాన్ని నిర్మించాలని సంకల్పం చేశామని గుర్తుచేశారు. ఈ ప్రాంతానికి పేరు పెట్టినప్పుడే వేంకటేశ్వర స్వామి తన ద్వారా సంకల్పించారని తెలిపారు. ఇక్కడి రైతాంగం 29 వేల మంది 33,000 ఎకరాల భూమిని స్వచ్ఛందం గా ఇచ్చారని.. వారిని అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. వారికి ఆ సంకల్పాన్ని వేంకటేశ్వర స్వామి కల్పించారన్నారు. కృష్ణానది తీరాన పవిత్రమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మితమైందని తెలిపారు. 1983లో తిరుమలలో అన్నదానాన్ని ఎన్టీఆర్ ప్రారంభిస్తే.. 2003లో ప్రాణదానం కార్యక్రమాన్ని స్విమ్స్‌లో ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. 'మా ఇంటి దైవం వేంకటేశ్వర స్వామి... మా ఇంటి నుంచి చూస్తే ఆయన నామాలు కనిపిస్తాయి' అని చెప్పుకొచ్చారు. ఎప్పుడూ కూడా వేంకటేశ్వర స్వామికి అప్రతిష్ట పాలు తెచ్చే పనిని చెయ్యనని.... ఎవరినీ చేయనివ్వనని స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి వద్దకు ఎప్పుడు వెళ్ళినా క్యూ లైన్‌లోనే వెళతానని తెలిపారు. ముఖ్యమంత్రిగా కాదు... భక్తుడిగా వెళతానని సీఎం అన్నారు. కొందరు తప్పులు చేస్తారని.. తప్పు చేసిన వారికి ఇంకో జన్మలో శిక్ష ఉంటుందను కుంటారని.. అయితే తప్పు చేస్తే మాత్రం వేంకటేశ్వర స్వామి ఈ జన్మలోనే శిక్షిస్తారన్నారు. గడచిన ప్రభుత్వం విధ్వంసం తప్ప మంచి చేసిన పరిస్థితులు లేవని విమర్శించారు. ఐదేళ్లు ఇక్కడ రైతులకు నరకాన్ని చూపించారన్నారు. వేంకటేశ్వర స్వామిని రైతులు నమ్ముకున్నారని.. న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర చేసిన ఈ ప్రాంత రైతులను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ దేవాలయాన్ని రూ.260 కోట్లతో పూర్తి చేస్తామన్నారు. తిరుపతి ప్రాంగణం తరహాలోనే ఇక్కడ గుడిని నిర్మిస్తామని.. రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. దేవాలయాల నిర్మాణానికి దాతలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యం, ఆనందం, సంపద ప్రతి ఒక్కరికి అందించాలని వేంకటేశ్వర స్వామి ప్రార్థిస్తున్నానని అన్నారు. దేవతల రాజధాని అమరావతి నమూనాగా ఈ అమరావతి ఉండాలని వేంకటేశ్వర స్వామిని కోరుతున్నట్లు తెలిపారు. రెండు దశల్లో రూ.260 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు జరుగనున్నాయి. ఆలయ ప్రాకారం, మహా రాజగోపురం, మండపాలు, ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణం జరుగనుంది. మాడ వీధులు, అన్నదాన కాంప్లెక్స్ తదితర నిర్మాణాలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. మొదటి దశలో రూ.140 కోట్లు వ్యయంతో వివిధ పనులు నిర్వహించనున్నారు. రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ మహాప్రాకారం నిర్మాణం జరుగనుంది. ఏడంతస్తుల మహా రాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్‌ల నిర్మించనుండగా.. వీటి నిర్మాణాలకు రూ.48 కోట్లు ఖర్చు చేయనున్నారు. శంకుస్థాపన



కార్యక్రమంలో దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మంత్రి నారాయణ, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు మెంబర్లు, రైతులు పాల్గొన్నారు. ఇందులో రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారాన్ని నిర్మిస్తారు. 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వం శ్రీవారి ఆలయాన్ని రూ.185 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయగా 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా.. దానిని రూ.36 కోట్లకు కుదించింది. తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి.. ఆలయాన్ని 2014-19 నాటి ప్రణాళికను మించి సకల హంగులతో అభివృద్ధి చేసేందుకు అడుగు ముందుకేసింది.

## ఐపీఎస్ అధికారి సస్పెన్షన్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి, నవంబర్ 27(శ్రీచక్ర) : సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ సస్పెన్షన్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలల పాటు పొడిగించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులు గురువారం జారీ చేసింది. దీంతో వచ్చే ఏడాది మే నెలాఖరు వరకు సంజయ్‌పై సస్పెన్షన్ విధించినట్లు అయింది. సంజయ్ సస్పెన్షన్‌కు సంబంధించి గతంలో ఇచ్చిన ఉత్తర్వులు నవంబర్ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది.ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ ఎన్ సంజయ్ పని చేశారు. ఆ సమయంలో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ప్రభుత్వానికి విజిలెన్స్ నివేదిక అందింది. దాంతో ఈ వ్యవహారంపై ఏసీబీ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ఆ కొద్ది రోజులకే సంజయ్‌పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఈ కేసులో అరెస్టయిన సంజయ్.. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న సంగతి తెలిసిందే.



## ఆన్‌లైన్ కంటెంట్‌పై సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, నవంబర్ 27(శ్రీచక్ర) : సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసిన కంటెంట్‌పై ఎవరో ఒకరు బాధ్యత వహించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వ్యక్తులు సొంతంగా ఛానెళ్లు ప్రారంభించి.. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వింతగా ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. గురువారం యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా కేసులో విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారం గురించి ప్రశ్నించడం ద్వారా యూట్యూబర్ రణ్‌వీర్ వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే.ఈ కేసులో



కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. ఇది కేవలం అశ్లీలతకు సంబంధించిన అంశమే కాదన్నారు. సామాజిక మాధ్యమాల్లో యూజర్లు జనరేట్ చేస్తోన్న కంటెంట్‌లోని లోపాలను సైతం ఎత్తిచూపుతోందని తెలిపారు. భావ వ్యక్తకరణ స్వేచ్ఛ అనేది ఒక అమూల్యమైన హక్కు అని అభివర్ణించారు. దానిని వక్రీకరించడం సరికాదని కోర్టుకు ఆయన విన్నవించారు.దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పందించారు. తాను సొంతంగా ఛానెల్ పెట్టాను. తాను ఎవరికీ జవాబుదారీగా ఉండను అనే సంకేతాలు వెళ్తున్నాయని.. ఇది సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆన్‌లైన్ కంటెంట్ విషయంలో ఎవరో ఒకరు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ కంటెంట్‌ను పర్యవేక్షించే వ్యవస్థ ఉన్నప్పుడు ఎందుకు ఈ తరహా ఘటనలు చోటుచేసుకుంటున్నాయని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా ప్రశ్నించింది. వినియోగదారులు సృష్టించిన సోషల్ మీడియా కంటెంట్‌ను నియంత్రించేలా నిబంధనలు తీసుకురావాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అందుకు కేంద్రానికి సుప్రీంకోర్టు నాలుగు వారాల గడువు ఇచ్చింది.

## స్కైరూట్ విజయం భారత యువశక్తికి స్ఫూర్తినిస్తుంది: ప్రధాని మోదీ

హైదరాబాద్, నవంబరు27(శ్రీచక్ర) : స్కైరూట్ విజయం భారత యువశక్తికి స్ఫూర్తిని ఇస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. అతిపెద్ద ప్రైవేట్ రాకెట్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. స్కైరూట్ ఇన్ఫినిటీ హైదరాబాద్ క్యాంపస్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు ప్రధాని. తొలి ప్రైవేట్ కమర్షియల్ రాకెట్ విక్రమ్-1ను ఆవిష్కరించారు. అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు.దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రాకెట్ ఫ్యాక్టరీ స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ఇవాళ ప్రారంభించామని చెప్పుకొచ్చారు. స్పేస్ సెక్టార్‌లో కో-ఆపరేటివ్, ఎకో సిస్టమ్‌ను తీసుకొచ్చామని వివరించారు. జన్ జీ అనుకున్నది సాధించేలా కేంద్రప్రభుత్వం సహకరిస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హాజరయ్యారు.



# శ్రీలంక తీరంలో కేంద్రీకృతమైన తుపాన్

**తుఫాన్‌కు దిత్వాహ్‌గా నామకరణం**
**మత్స్యకారులను అప్రమత్తం చేసిన అధికారులు**
**ఏపిలో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక**



విశాఖపట్నం,నవంబర్ 27(శ్రీచక్ర) : నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో తీవ్ర వాయుగుండం.. తుపానుగా మారిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపానుకు 'దిత్వాహ్'గా యెమన్ దేశం నామకరణం చేసినట్టు అధికారులు తెలిపారు. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరికి ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా తీరం వైపు గడిచిన 6 గంటల్లో గంటకు 15 కి.మీ వేగంతో తుపాను కదులు తోందని పేర్కొన్నారు. దిత్వాహ్ తుపాను శ్రీలంక ట్రింకోమలీకి 200 కి.మీ, పుదుచ్చేరికి 610 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 700 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీంతో రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో రెండో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈనెల 30న ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఆయా జిల్లాల్లో 20 సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.శ్రీలంకను అనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడింది. ఈ మేరకు విశాఖపట్నంలోని తుఫాన్ హెచ్చరికల కేంద్రం ఉన్నతాధికారి జగన్నాథ కుమార్ వెల్లడించారు. ఈ తుఫాన్ కారణంగా రానున్న వారం రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు.. మరికొన్ని ప్రదేశాల్లో భారీ వర్షాల నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమయంలో తీరం వెంబడి గరిష్టంగా 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. కాబట్టి సముద్రంలో వేటకు వెళ్ళ వద్దని మత్స్యకారులను హెచ్చరించారు. తీరం వెంబడి ఉన్న పోర్టులో రెండో నెంబరు ప్రమాద హెచ్చరికను జారీ చేశామని జగన్నాథ కుమార్ వివరించారు. ఇక దిత్వా తుఫాన్ కారణంగా.. శనివారం నుంచి సోమవారం వరకు అంటే.. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయిన అంచనా వేస్తున్నారు. 29వ తేదీన అన్నమయ్య, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు.

# రైతులపై మొసలి కన్నీరు ఆపండి

**మీ ఐదేళ్ల పాలనలో ఎలా ఉండేదో తెలుసు**
**రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాం**
**24గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తున్నాం**
**వైసిపి నేతల విమర్శలను తిప్పికొట్టిన మంత్రి నాదెండ్ల**



విజయవాడ,నవంబర్ 27(శ్రీచక్ర) : ఐదేళ్ల పాటు రైతులను కనీసంగా కూడా పట్టించుకోని వైకాపా ఇప్పుడు రైతుల గురించి మొసలి కన్నీరు కార్చడం వింతగా ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ధాన్యం సేకరణ మొదలు, వారికి వివిధ రకాల సాయం అందించడంలో గత ఐదేళ్లలో ఎలా ఉండేదో రైతులే చెబుతారని అన్నారు. రైతులకు రూపాయి నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ మంత్రి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 24 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని.. అయినా వైసీపీ నేతలు అన్యాయంగా అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.1674 కోట్లు బకాయిలు పెట్టి పారిపోయిన వైసీపీ నేతలా రైతుల పక్షాన మాట్లాడేది అంటూ ÷ర్ అయ్యారు. ఇప్పటి వరకు 8 లక్షల 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. కృష్ణా జిల్లాలో లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం రికార్డ్ అని తెలిపారు. గోదావరి జిల్లాల నుంచి లక్ష టన్నుల పైనే ధాన్యం సేకరించామని చెప్పారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారని.. వారి మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ నేతలు నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో కృష్ణా జిల్లాలో 2022-23 ఖరీఫ్‌లో కేవలం 13వేల 560 మెట్రిక్ టన్నులు ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. 2023-24లో 16 వేల 978 మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారని తెలిపారు. కొన్నామని చెప్పుకొచ్చారు. ఖరీఫ్, రబీలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాల్లో ట్రాన్స్ పోర్టు వాహనాల బకాయిలు నేడు రూ.9 కోట్లు చెల్లించామని మంత్రి చెప్పారు.

# సంపాదకీయం

## బలపడుతున్న మాతృశక్తి

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శిఖరం ఎవరెస్టును రెండుసార్లు అధిరోహించిన భారత మహిళ సంతోష్ యాదవ్‌ను తమ వ్యవస్థాపక దినోత్సవానికి ఆహ్వానించి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) ఒక కొత్త చర్చకు తెరతీసింది. అసలు మహిళలపై ఆరెస్సెస్ వైఖరి మారుతోందా? అనే ప్రశ్న కూడా ఉత్పన్నం అవుతోంది. సంఘ్ పరివార్ నిబంధనల ప్రకారం, కేవలం "హిందూ పురుషులు"లు మాత్రమే ఆరెస్సెస్‌లో సభ్యులు కాగలరు. మహిళలకు ఇక్కడ ప్రత్యేక విభాగం ఉంది.దసరా రోజు ప్రసంగానికి ముందుగా ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ దుర్గాదేవి పూజ చేశారు. ఆరెస్సెస్‌లో ఉదయం నిర్వహించే ''శాఖ'' మినహా.. మిగతా పనులన్నింటిలోనూ పురుషుల్లానే మహిళలు కూడా పాలుపంచుకుంటారని ఆ ఆరోజు ఆయన చెప్పారు.ఇప్పుడు తాజాగా సంతోష్ యాదవ్‌తో ఆయన వేదిక పంచుకొని మహిళలపై తమ వైఖరి మారుతోందని చెప్పే చర్చను మరో అడుగు ముందుకు తీసుకెళ్లారు. అంతేకాదు.. అంతటా శాంతి, పవిత్రతలు నెలకొనేలా చూడటంలో స్త్రీ శక్తికి ప్రాధాన్యం ఇవ్వడం అనివార్యం"అని కూడా ఆయన అన్నారు.మహిళల గురించి చర్చ వచ్చిన ప్రతిసారీ "రాష్ట్ర సేవిక సమితి" పేరును ఆరెస్సెస్ ముందుకు తీసుకొస్తుంది. సంఘ్‌లో ఇది మహిళల విభాగం. అయితే, దీని పేరు పెద్దగా వినిపించదు.నిజానికి సేవిక సమితిని కూడా ఆరెస్సెస్ అనే పిలుస్తారు. దీన్ని కూడా ప్రధాన ఆరెస్సెస్‌లానే విజయ దశమి రోజు కేశవ్ బలిరామ్ హేగ్డేవార్ మొదలుపెట్టారు.సంఘ్‌లో పురుషాధిపత్యంపై చాలా చర్చ జరుగుతుంటోంది. ఈ వైఖరిని మార్చే ప్రయత్నాల్లో భాగంగానే ప్రస్తుతం సంతోష్ యాదవ్‌ను ఆహ్వానించినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇదివరకు కూడా కాంగ్రెస్ నాయకురాలు రాజ్‌కుమారి అమృత్ కౌర్, మాజీ ఎంపీ అనుసూయ బాయి కాలే ఇలా మరికొంత మంది ప్రముఖులను కూడా ఇదివరకు ఆరెస్సెస్ ఇలా ఆహ్వానించింది.భారత సంప్రదాయంలో స్త్రీ, పురుషులను ఒకరికొకరు తోడు–నీడగా మోహన్ భాగవత్ చెబుతుంటారు. "విదేశీ దండయాత్రల వల్ల ఈ సంప్రదాయం పూర్తిగా దెబ్బతింది. అయితే, పూజించడం లేదంటే రెండో తరగతి పౌరులుగా వంటగదికే పరిమితం చేయడం లాంటివి ఎక్కువయ్యాయి. నేడు మళ్లీ మాతృశక్తికి సాధికారత కల్పించాలి. ఉద్యోగం, కుటుంబం, ప్రజాజీవనం ఇలా అన్నింటిలోనూ వారికి సగ భాగం ఇవ్వాలి"అని ఆయన చెప్పారు.ఇటీవల సమాజంలోని భిన్న వర్గాలకు చెందిన ప్రతినిధులతో ఆరెస్సెస్ చర్చలు మొదలుపెట్టింది. సామాజిక సమస్యలు, కుల వివక్ష లాంటి అంశాలపై ఇమామ్ షాహిబ్‌తో మాట్లాడేందుకు మోహన్ భాగవత్ ముస్లింల ప్రార్థనా స్థలానికి కూడా వెళ్లారు. దీంతో ఆరెస్సెస్ వైఖరిలో మార్పు వస్తోందనే చర్చ ఎక్కువైంది.సమాజంలో తమపై పడిన ముద్రను చెరిపేసుకోవడానికి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి రాజకీయ లబ్ధి చేకూర్చేందుకు నేడు సంఘ్ తీవ్రంగా ప్రయత్నిస్తోందని రాజకీయ విమర్శకులు అంటున్నారు. అయితే, మహిళల విషయంలో గత మూడు దశాబ్దాలుగా ఆరెస్సెస్ వైఖరి మారుతూ వస్తోందని సంఘ్ మద్దతుదారులు అంటున్నారు.మీరు ప్రసంగంలో భాగవత్ వాడిన పదాలను జాగ్రత్తగా గమనించండి. దానిలో పురుషాధిక్య పదజాలం చాలా కనిపిస్తుంది. అసలు సంప్రదాయ కుటుంబ వ్యవస్థకు వెలుపల మహిళలు జీవించలేరనే ధోరణిలో ఆయన మాట్లాడారు. మహిళలకు వారి శరీరాలపై వారికి హక్కులు ఇచ్చేందుకు సంఘ్ సిద్ధంగా లేదు"అని దిల్లీ జవహర్‌లాల్ యూనివర్సిటీలోని సోషియాలజీ ప్రొఫెసర్ హరీశ్ వాంఖడే అన్నారు.మోహన్ భాగవత్ తన ప్రసంగంలో మహిళల గురించి మాట్లాడేటప్పుడు పదేపదే ''మాతృ–శక్తి'' అనే పదాన్ని ఉపయోగిస్తూ కనిపించారు. ముఖ్యంగా మహిళల జీవితంలో "మాతృత్వం" అనే అంశానికి ఆరెస్సెన్ ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇస్తుంటుంది.నాగ్‌పుర్‌కు చెందిన మరాఠీ రచయిత అరుణ సబానే ఈ విషయంపై మాట్లాడుతూ.. "తల్లి అనే పదం వారికి ఒక లక్ష్మణ రేఖ లాంటిది. మహిళలు ఈ గీత దాటి ముందుకు రాకూడదని వారు భావిస్తారు"అని ఆమె అన్నారు. 1987 నుంచీ సంఘ్‌లో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వడం క్రమంగా పెరుగుతూ వస్తోందని ఏళ్ల నుంచీ ఆరెస్సెస్‌లో పనిచేస్తున్న దిలీప్ దేవధర్ అన్నారు. "ఇక్కడ సంఘ్‌లో ఒక కుటుంబ సభ్యుడు చేరితే, ఆ కుటుంబం మొత్తం దానిలో చేరినట్లే. ఇక్కడ పురుషులతోపాటు మహిళలు కూడా సంఘ్‌లో చేరినట్లుగానే భావించాలి"అని ఆయన వివరించారు.అయితే, సంఘ్‌లో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందనే విషయాన్ని దిలీప్ అంగీకరించారు. "సమాజంలో మహిళల సంఖ్యతో పోలిస్తే, వారికి సముచిత స్థానం లభించడంలేదు"అని ఆయన అన్నారు.ఎనిమిదేళ్ల విరామం తర్వాత, నేను మళ్లీ సంఘ్ విజయదశమి కార్యక్రమానికి మళ్లీ హాజరయ్యాను. ఇక్కడ ముఖ్య అతిథుల్లో చాలా మంది కనిపించారు. అయితే, "పార్థ సంచాలన్" సహా కొన్ని కార్యక్రమాల్లో మహిళలు కనిపించలేదు.ఈ విషయంపై అక్కడ వాలంటీర్లతో మాట్లాడినప్పుడు.. "కొన్ని కార్యక్రమాల్లో మహిళలు పాల్గొనని మాట వాస్తవమే. దీని బట్టి సంఘ్‌లో మహిళలే లేరని అనుకోకూడదు.

## ఎంఎస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్ విద్యార్థులు ఘనవిజయం



మార్కాపురం నవంబర్ 27 శ్రీ చక్ర: మార్కాపురం. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఎస్ వి కే టి డిగ్రీ కళాశాల అంబేద్కర్ భవనంలో నవంబర్ 23 నుంచి 26 వరకు జరిగిన 69 వ ఎస్ జి ఎఫ్ ఏపీ ఇంటర్డిస్టిక్కరాటి ఛాంపియన్స్ 2025 26 రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రకాశం జిల్లా తరపున పాల్గొన్న ఎం ఎస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్ విద్యార్థులు అద్భుతాన్ని ప్రదర్శించి పలువురు పథకాలు సాధించారు. ఈ పోటీల్లో వివిధ వయా బరువు విభాగాల్లో విజేత వివరాలు ఉన్నాయి గోల్డ్ మెడల్ విజేత షేక్ జోయా సిద్ధికి ఇండర్ 14 ఏళ్ల బాలిక 50 కేజీలు 2. షేక్ హుస్సేన్ భాష. అండర్ 17 బాయ్స్,66 కేజీస్ సిల్వర్ మెడల్ విజేత 3 జవాంగుల సాయి భార్గవ్ అండర్ 17 బాయ్స్ 50 కేజీలు 4 షేక్ ఎండి షాకీర్ భాష అండర్ 17 బాయ్స్ 82 కేజీలు షేక్ రిజ్వానా అండర్ 14 బాలికల 50 కేజీ ఈ విషయంలో గోల్డ్ మెడల్ ఇద్దరు నెగిన విద్యార్థులను 2025 జనవరి లో ఇండోరియా మరియు పూణే జాతీయ సాయి స్కూల్ గేమ్స్ కరాటే పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున అర్హత సాధించారు విద్యార్థులపై ప్రతిభ పై ఆనందం వ్యక్తం ఏం ఎస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్ చీఫ్ ఎగ్జావినియర్ మారం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శ్రమ క్రమశిక్షణ నిబద్ధత సాధించిన ఈ ఫలితం మొత్తం మార్కాపురం గర్వకారణం అని పేర్కొన్నారు. అంతేకాక భవిష్యత్తులో మరిన్ని రాష్ట్రస్థాయి పథకాలను సాధించేందుకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, సహకారంతో హిందూ స్మశాన వాటిక కు ఆర్థిక సహకారం



మార్కాపురం నవంబర్ 27 శ్రీ చక్రమార్కాపురం తర్లుపాడు హిందూ స్మశాన వాటికకు స్వచ్ఛంద సేవ సంస్థ మార్కాపురం శాఖ పాడే మోసే స్ట్రక్చర్ ను సామాజిక కార్యకర్త ఉపాధ్యాయుడు అయినటువంటి కశెట్టి జగన్ బాబు కు అందజేశారు ఈ సందర్భంగా కశెట్టి జగన్ మాట్లాడుతూ దాతల సహాయం తో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి చేస్తున్నామని అభివృద్ధికి ఇంకా దాతలు ముందుకు రావాలని కోరారు .ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి ప్రధాన కార్యదర్శి అన్నా రాము, కోశాధికారి తడికమల్ల శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ రామాంజనేయులు గారు మరియు కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు మనం ఎంత పెద్ద వారమైనా, ఎన్ని విజయాలు సాధించిన చివరి మజిలీ అయినటువంటి స్మశాన వాటిక ప్రతి ఒక్కరికి అవసరం అని అభివృద్ధి కి సహకరించాలని దాతలు ముందు కు రావాలని కోరారు

## సందీప్ మక్తాలకు యూఏఈ గోల్డెన్ వీసా

**ప్రపంచ వేదికపై తెలుగు నాయకత్వానికి దక్కిన అత్యున్నత గౌరవం!**
**ఎటువంటి పెట్టుబడి లేకుండానే రాజభవన మద్దతుతో ఆమోదించిన గుర్తింపు- ?**
**అరుదైన గోల్డెన్ వీసాతో మక్తాలాకు యూఏఈ ప్రభుత్వం పంపిన భారీ విశ్వాస సందేశంయూఏఈ**



హైదరాబాద్, స్వాతి కిరణం ప్రతినిధి 27 నవంబర్ 2025: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అందించే అత్యంత అరుదైన ప్రతిష్ఠాత్మక గౌరవాలలో ఒకటైన 'యూఏఈ గోల్డెన్ విసా'ను ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి ఛైర్మన్ సందీప్ మక్తాల అందుకున్నారు.రాస్ అల్ ఖైమా రాజభవనం మద్దతుతో ఈ అరుదైన గౌరవాన్ని అందుకున్న మొట్టమొదటి తెలుగు టెక్ లీడర్ సందీప్ మక్తాల కావడం విశేషం. ఇది కేవలం ఒక వీసా కాదు, సాంకేతికత, ఆవిష్కరణలు మరియు ప్రపంచ శాంతికి ఆయన చేస్తున్న అద్భుతమైన సేవలకు లభించిన అంతర్జాతీయ గుర్తింపు.ఈ ప్రతిష్టాత్మక 10 సంవత్సరాల రెసిడెన్సీ వీసా ఏ విధమైన పెట్టుబడి అవసరం లేకుండానే ప్రకటించబడింది. యూఏఈ ప్రభుత్వం అన్ని వీసా సంబంధిత ఖర్చులను సంపూర్ణంగా భరించడం ద్వారా, మక్తాలా గారి ప్రపంచ స్థాయి సేవలను గుర్తించింది. 2019లో ప్రవేశపెట్టబడిన యూఏఈ గోల్డెన్ విసా, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన దీర్ఘకాల గౌరవాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ప్రపంచ స్థాయి ప్రభావం కలిగిన వ్యక్తులకు మాత్రమే ఈ గుర్తింపు అందజేయబడుతుంది. షారుఖాన్, సోను సూద్, ఎం.ఏ. యూసుఫ్ అలీ వంటి కొద్దిమంది అత్యంత గౌరవనీయ భారతీయులు గతంలో ఈ గౌరవాన్ని స్వీకరించారు. ఎటువంటి పెట్టుబడి లేకుండా, పూర్తిగా ప్రతిభ ఆధారంగా ఈ విసాను పొందడం మక్తాలాను అత్యంత అరుదైన వర్గంలో నిలిపింది.గౌరవానికి ప్రతీకగా, యూఏఈ మక్తాలా కుటుంబానికి మొత్తం గోల్డెన్ వీసాను మంజూరు చేసింది. ఇందులో ఆయన భార్య, పిల్లలు, తల్లిదండ్రులు కూడా ఉండటం విశేషం. కుటుంబం ప్రతిబింబించే విలువలు మరియు ప్రపంచ దృష్టికోణం గుర్తిస్తూ ఈ గౌరవాన్ని యూఏఈ అందించింది. టెక్నాలజీ, ఆవిష్కరణల దౌత్యం, వ్యవస్థాపకత మరియు ప్రపంచ శాంతి చొరవల కార్యక్రమాల విభాగాల్లో మక్తాలా చేస్తున్న విశిష్ట సేవలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి (డబ్ల్యూటిఐటిసి) ఛైర్మన్‌గా 63 దేశాలలోని 2,843 కంపెనీలను ప్రతినిధ్యం వహిస్తున్నారు. టిఐటిఏ గ్లోబల్ ప్రెసిడెంట్‌గా సేవలందిస్తూ, టీ కన్సల్ట్ మరియు తన మధ్యప్రాచ్య విస్తరణ మిషన్ ఎక్స్ పాన్ట్ ఎంఈ ద్వారా సరిహద్దులను దాటి ఇన్నోవేషన్‌కు తోడ్పడ్డారు. నోబెల్ పురస్కార గ్రహీతలు మద్దతు తెలిపిన ఆయన సైబర్ సత్యాగ్రహ పీస్ మిషన్ నైతిక సాంకేతికత మరియు శాంతి నిర్మాణంలో ప్రపంచవ్యాప్తంగా ? ఆయన ప్రభావం వెలుగులోకి తెచ్చింది. సందీప్ మక్తాల ఇప్పటి వరకు 63 దేశాల్లోని ప్రేక్షకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇందులో ఐక్యరాజ్యసమితి వేదిక, మైక్రోసాఫ్ట్ ప్రధాన కార్యాలయం, నోబెల్ శాంతి బహుమతి గ్రహీతల ప్రపంచ సదస్సు వంటి ప్రతిష్ఠాత్మక వేదికలు ఉన్నాయి. అలాగే, భారత ప్రధాని మోదీ గారు, అంతర్జాతీయ వ్యాపార దిగ్గజం కార్లోస్ స్లిమ్ వంటి నేతల నుండి కూడా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించింది.ఈ ప్యాలెస్–ఎండోర్స్డ్ గోల్డెన్ విసా అసాధారణ విశ్వాసానికి ప్రతీకగా నిలిచి, మక్తాలాను ఇన్నోవేషన్, శాంతి మరియు సహకారానికి గ్లోబల్ అంబాసడర్‌గా ప్రతిష్ఠిస్తోంది. ఇది యూఏఈ యొక్క ముందడుగు దృష్టికోణంతో పూర్తిగా అనుసంధానమై ఉంటుంది

## మల్లన్న సన్నిధిలో నంద్యాల వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన





శ్రీశైలం నవంబర్ 27 శ్రీశైల దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) గురువారం నాడు శ్రీసాయి నాట్యకళాశాల, నందికొట్కూరు,నంద్యాల బృందం వారిచే కూచిపూడి నృత్య కార్యక్రమం నిర్వహించబడుతోంది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కూచిపూడి నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో గజవదన, ఓం నమశ్శివాయ, భో..శంభో, సదాశివ గంగాధర తదితర గీతాలకు తులసి, లక్ష్మీ,ధనుశ్రీ,హన్సిక,సర్వజ్ఞతదితరులు నాట్యం చేయనున్నారు .కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి .శ్రీస్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## కురంగి వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం నవంబర్ 27 శ్రీ చక్రమార్కాపురం పట్టణంలోని శుభం కన్వెన్షన్‌హల్ నందు కురంగి వెంకటేశ్వర్లు,లక్ష్మీదేవి గార్ల కుమారుడు వివాహ మహోత్సవానికి హాజరుఅయి నూతన వధూవరులు అయిన సుబ్బారావు,విద్యశ్రీ గార్లను ఆశీర్వదించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం మరియు పరిసర ప్రాంత మహిళలకు శుభవార్త



మార్కాపురం నవంబర్ 27 శ్రీ చక్రమార్కాపురం ప్రతి నెల జరిగే నాలుగవ శుక్రవారం ఉచిత క్యాంపులో భాగంగా ఈనెల 28 వ తేదీ అనగా శుక్రవారం శ్రావణి హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు మరియు మహిళలకు ఉచిత మెడికల్ క్యాంపు కలదు.ఈఉచిత క్యాంపు నందు ఉచిత ఓపి తో పాటు స్కానింగ్ ఉచితంగా చేయబడును. అదేవిధంగా ఫ్రీ క్యాంపులో బుక్ చేసుకున్న గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ మరియు నార్మల్ డెలివరీ కి అయ్యే ఖర్చులో 30% తగ్గించబడును. కావున మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు..డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, శ్రావణి హాస్పిటల్, మార్కాపురం..ఫోన్నెంబర్..

## ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళలు



మార్కాపురం నవంబర్ 28 శ్రీ చక్రమార్కాపురం భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నాలుగో వార్డుల మహిళలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళలు ఈ సందర్భంగా లక్ష్మిమాట్లాడు మార్కాపురం అదృష్టం మేరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు జిల్లాకు జిల్లా ఆమోద ముద్ర వేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి రవణమ్మ పుల్లమ్మ అన్నపూర్ణ రాములమ్మ కుమారి అంజమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు

## మార్కాపురం జిల్లా కు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు కృతజ్ఞతలు కడియం రామయ్య, న్యాయవాది.

మార్కాపురం,నవంబర్ 27: శ్రీ చక్ర మార్కాపురం కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లా ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నాయకుడు లోకేష్ బాబు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవన్,బీజేపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు సెగ్గెం శ్రీనివాసులు, మార్కాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబులకు మార్కాపురం పట్టణ ప్రముఖ న్యాయవాది కడియం రామయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సారథ్యంలో పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ మార్కాపురం జిల్లా సహకారం అయ్యిందని తెలిపారు. జిల్లా ఏర్పాటుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు



శ్రీచక్ర SREECHAKRA TELUGU DAILY

శుక్రవారం నవంబర్28 2025

# నగర పరిశుభ్రత భద్రత అందరి బాధ్యత

## నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ విజ్ఞప్తి
## ఖాళీ స్థలాల స్వచ్ఛంద శుభ్రత తప్పనిసరి
## రహదారుల్లో పశువులు వదిలితే చర్యలు
## ఆహారం బహిరంగంలో పారవేతపై కఠిన నిషేధం

కర్నూలు (శ్రీచక్ర) నగరపాలక సంస్థ;నగర పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, రహదారి భద్రత పట్ల ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర అందాన్ని కాపాడుకోవడం, ప్రజారోగ్యాన్ని సంరక్షించడం కోసం సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు.నగరంలోని అపరిశుభ్రంగా పెరిగిన పిచ్చి మొక్కలతో ఉన్న ఖాళీ స్థలాలను యజమానులు వెంటనే శుభ్రం చేసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. అలాగే రహదారులపై పశువులను వదిలితే వాటిని గోశాలకు తరలించి, ఒక వారంలో జరిమానా చెల్లించకపోతే యాజమాన్య హక్కులు రద్దవుతాయని స్పష్టం చేశారు.హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్స్, తదితర సంస్థల నిర్వాహకులు మిగిలిన ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ బహిరంగ ప్రదేశాల్లో పారవేయరాదని హెచ్చరించారు. ఇది నగరంలో కుక్కల బెడద పెరగడానికి ప్రధాన కారణమవుతుంది అని తెలిపారు. మిగిలిన ఆహారాన్ని కేవలం



మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకే అప్ప గించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు సమస్యల ను నివారించి, స్వచ్ఛమైన నగర నిర్మాణంలో సహకరించాలని కమిషనర్ కోరారు.

# యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు





కర్నూలు, నవంబర్ 26 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 112 గాని లేదా డయల్ 100 గాని సమాచారం అందించాలని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్ల పరిధులలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేస్తున్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు





కోట నవంబర్ 27 (శ్రీ చక్ర): మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని కోట తాహసిల్దార్ కటారి.జయ జయ రావు,ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్, ఏపిఎం అనిలా అన్నారు.ఈ సందర్భంగా కోట మండలంలోని స్థానిక వెలుగు కార్యాలయం ఏ పి ఎమ్ అనీలా ఆధ్వర్యంలో జెండర్ సమానత్వం కోసం పొదుపు మహిళలతో కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా స్థానిక వెలుగు కార్యాలయం నుండి కోట ఆర్ అండ్ బి రోడ్డు వరకు పలు నినాదాలు చేస్తూ భారీ స్థాయిలో ర్యాలీని చేపట్టారు.అదేవిధంగా మహిళలకు ఉండే హక్కులను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో కోట తాహసిల్దార్ కటారి.జయ జయ రావు ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్,ఏపీఎమ్ అనీలా, పొదుపు సీసీలు సుబ్రహ్మణ్యం,ప్రసాద్, అకౌంటెంట్ హిమబిందు,తదితర పొదుపు మహిళలు పాల్గొన్నారు

# బీపీఎస్–ఎల్ఆర్యస్ అమలు వేగవంతం చేయాలి

## అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
## అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సూచనలు
## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

కర్నూలు, నవంబర్ 27(శ్రీచక్ర): బిల్డింగ్ పీనలైజేషన్ పథకం (బీపీఎస్), లేఅవుట్ రెగ్యులరైజేషన్ పథకం (ఎల్ఆర్యస్) అమలు కర్నూలు నగరంలో వేగవంతంగా జరగాలని, ఈ రెండు పథకాల ప్రయోజనాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. గురువారం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని క్రెడాయ్ కార్యాలయ సమావేశ భవనంలో కమిషనర్, ప్రాంతీయ పట్టణ ప్రణాళిక ఉప సంచాలకులతో కలిసి బిల్డర్లు, పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు, అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని ప్రజలు పూర్తిగా వినియోగించుకునేందుకు అధికార సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ నిర్మాణాలను గుర్తించాలని సూచించారు. సంబంధితులకి నోటీసులు జారీ చేసి బీపీఎస్, ఎల్ఆర్యస్ పథకాల ద్వారా తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేయాలని తెలిపారు. వచ్చే జనవరి 23 వరకు ఎల్ఆర్యస్, మార్చి 11 వరకు బీపీఎస్ గడువు కొనసాగుతుందని, అప్పటి వరకు ప్రక్రియను పూర్తి చేయాల్సిందిగా సూచించారు.అనుమతుల్లేకుండా నిర్మించిన భవనాలకు నిర్మాణ విస్తీర్ణం, స్థల యోజన, భద్రత హామీ పత్రం, రహదారి విస్తరణ సమ్మతి పత్రం, అర్హత కలిగిన నిర్మాణ ఇంజినీర్ అందించే స్థిరత్వ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలన్నారు. ప్రభుత్వ భూములు, వివాదాస్పద యాజమాన్యభూములు, చెరువులు, వాగులు, కాలువలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలు, తీరప్రాంత నియంత్రణ మండలి నియమాలకు విరుద్ధంగా ఉండే నిర్మాణాలకు బీపీఎస్ వర్తించదని స్పష్టం చేశారు. అనధికార లేఅవుట్ల విషయంలో తక్షణమే నోటీసులు జారీ చేసి, క్రమబద్ధీకరణకు ప్రజలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. పథకాల ద్వారా క్రమబద్ధీకరణ చేయనివారిపై చట్టపరమైన చర్యల్లో ఎలాంటి



ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. ఎల్ఆర్యస్ పథకానికి ఇప్పటివరకు రెండు విడతల్లో మొత్తం 1,988 దరఖాస్తులు అందాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా సూచించారు. ప్రాంతీయ పట్టణ ప్రణాళిక ఉప సంచాలకులు మాట్లాడుతూ.. 120 రోజుల్లోగా లిలిలి.ఎజూబ.జీజూ.ణనీల.తిని ద్వారా లైసెన్స్ టెక్నికల్ పర్సన్ల (ఎల్టీపీ) దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. 1986 జనవరి 1 నుంచీ 2025 ఆగస్టు 31 వరకు నిర్మించబడిన భవనాలకు బీపీఎస్ వర్తిస్తుందని చెప్పారు. 60 గజాలలోపు (జీ+1) నివాస గృహాలకు బీపీఎస్ వర్తించదని, 1997 డిసెంబర్ 31కి ముందు నిర్మాణాలపై పీనలైజేషన్ రుసుముల్లో 25% రాయితీ, నోటిఫైడ్ మురికివాడల్లో 50% రాయితీ వర్తిస్తుందని వివరించారు. దరఖాస్తు కోసం యాజమాన్య హక్కు పత్రం, ఎన్కంబరెన్స్, మార్కెట్ విలువ సర్టిఫికెట్, అనుమతి ప్లాన్, భవనం పూర్తి చూపించే రెండు తాజా ఫొటోలు, నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాల డ్రాయింగ్లు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. బిల్టప్ ఏరియా, సైట్ ప్లాన్, ఇండెమ్నిటీ బాండ్, రోడ్డు విస్తరణ సమ్మతి పత్రం, స్ట్రక్చరల్ ఇంజినీర్ ఇచ్చే నిర్మాణ స్థిరత్వ ధ్రువీకరణ పత్రం కూడా తప్పనిసరని తెలిపారు. సమావేశంలో ఇన్ఛార్జి సిటీ ప్లానర్ వెంకటరమణ, జిల్లా పట్టణ నిర్మాణ అధికారి శశిలత, కుడా సహాయ ప్రణాళికాధికారి హయాత్ మొద్దిన్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, క్రెడాయ్ నిర్వాహక సభ్యులు, సాంకేతిక నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్ లో పొరపాట్లకు తావివ్వరాదు

## బిఎల్వో లు ఇంటింటికీ వెళ్ళి విచారించాలి - జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, నవంబర్ 26 (శ్రీచక్ర): జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పొరపాట్లకు తావివ్వరాదని జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి శిక్షణా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో కర్నూలు (అర్బన్), పాణ్యం, ఆదోని నియోజకవర్గాల బూత్ లెవెల్ ఆఫీసర్ (బిఎల్ఓ)ల తో ఎస్.ఐ.ఆర్ – 2026 శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కర్నూలు, పాణ్యం ,ఆదోని నియోజకవర్గాలకు సంబంధించిన ఓటర్ల మ్యాపింగ్ వెనుకబడి ఉందన్నారు.. ఈ ప్రక్రియలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల నిర్వహణ చాలా కీలకమన్నారు.. ఎన్నికల నిర్వహణ బాగా జరగాలంటే పటిష్టమైన ఓటర్ జాబితా ఉండాలన్నారు.. అందులో భాగంగానే ఈ ప్రక్రియ నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. 2002 ఓటర్ల జాబితా, 2025 ఓటర్ ల జాబితా లో ఉన్న ఓటర్లను సరిచూసి ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరుగుతోందని, ముందుగా టేబుల్ టాప్ ఎక్సర్సైజ్ ను పూర్తి చేసి అనంతరం.బిఎల్వో లు ఇంటింటికీ వెళ్ళి ఓటర్ల గురించి విచారించి, నిర్ణీత ఫారంలలో ఓటర్ వివరాలు సేకరించుకోవాలని, ఆ తర్వాతనే డ్రాఫ్ట్ రోల్ లో పేర్లు ఉంచాలని తెలిపారు. మరణించిన ఓటర్ వివరాలు మరియు అందుబాటులో లేని ఓటర్ల వివరాలు నిర్ణీత ఫారాలలో సేకరించుకొని, నోటీసులు అందజేసి తొలగించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే పది రోజుల్లో అర్బన్ 80 శాతం, రూరల్ 90 శాతం ఓటర్ల మ్యాపింగ్ జరగాలని, ఈ ప్రక్రియను ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ , డిఆర్వో వెంకట నారాయణమ్మ , సంబంధిత నియోజకవర్గాల తహసిల్దార్ లు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దారులు పాల్గొన్నారు.

# దర్శిలో సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణానికి డాక్టర్ లక్ష్మి వినతి :మంత్రి అనగాని సానుకూలత

దర్శి,నియోజకవర్గ కేంద్రమైన దర్శి లో సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గౌరవ రెవిన్యూ సబ్ రిజిస్టర్ ల శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాద్ ను దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. సచివాలయంలో గురువారం మంత్రి అనగానిని డాక్టర్ లక్ష్మి మర్యాదపూర్వకం గా కలిసి ప్రకాశం జిల్లాలో దర్శిని కొనసాగించడం పట్ల ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ కార్యాలయానికి అవసరమైన సుమారు రెండు కోట్ల నిధుల అంచనాలతో మంత్రి గారికి వినతి పత్రం అందజేశారు. దీనిపై మంత్రి అనగాని సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు. అదే విధంగా దర్శి నియోజకవర్గం కి రెవిన్యూ డివిజన్ గా అడ్డంకి ఉంటుందని కూడా ఈ సందర్భంగా మంత్రి తో జరిగిన చర్చల లో వివరించినట్లు ఆమె తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి నారా లోకేష్ బాబు గారు, గౌరవ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. దర్శి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దర్శిని ప్రకాశం లో కొనసాగించడం మన కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయంగా ఆమె అభిప్రాయపడ్డారు. అదేవిధంగా నియోజక



ంలోని రెవెన్యూ సమస్యలు, సిబ్బంది కొరత, భూ వివాదాలు, తదితర అంశాలపై సుదీర్ఘంగా రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో డాక్టర్ లక్ష్మి చర్చించారు. అదేవిధంగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఉన్న సానుకూలత, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు అంశాలపై చర్చించినట్లు డాక్టర్ లక్ష్మి వివరించారు. గౌరవ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో పాటు గౌరవ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ గారితో కూడా ఆమె మర్యాదపూర్వక భేటీలో మాట్లాడారు, నియోజకవర్గ రాజకీయాలపై కొంత సేపు చర్చించారు. కూటమి ప్రభుత్వం 18 నెలల పాలనలో ప్రజల్లో ఉన్న స్పందన, అభివృద్ధి కార్యక్రమాలు అమలు, టిడిపి ఇన్చార్జిగా గ్రామాలలో పార్టీ క్యాడర్ తో ఆమెకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి వివరించారు. ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు గారు యువతకు స్ఫూర్తిగా అనేక కార్యక్రమాల ముందుకు తీసుకు వెళుతున్నారని, నడుస్తుందని డాక్టర్ లక్ష్మి గౌరవ ఎంపీ గారు సతీష్ గారితో కొంతసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా సతీష్ గారు మాట్లాడుతూ...తిరిగి దర్శిలో తెలుగుదేశం జెండా ఎగురుతుందని, మీరు పడుతున్న కష్టం తెలుసని ఆయన డాక్టర్ లక్ష్మి పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# ప్రతి కార్మికుడికి ఈ - శ్రామ్ కార్డులు అందేలా కృషి చేస్తాం





కర్నూలు లీగల్,నవంబర్ 27(శ్రీచక్ర):అసంఘటితరంగాల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి ఈ–శ్రామ్ కార్డులు అందేలా కృషి చేస్తామని లీగల్ సర్వీసెస్ యూనిట్ మెంబర్ రాయపాటి శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక బుధవారపేటలోని పొదుపు మహిళలకు, భవన నిర్మాణ కార్మికులకుఈ–శ్రమ్కార్డులపైఅవగాహనసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్డులు పొందిన వారికి ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రతా పథకాలు, వివిధ సంక్షేమ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క కార్మికునికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రెండు లక్షల ప్రమాద మరణ బీమా ఉచితంగా కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కేశన్న ఈ–శ్రామ్ కార్డులు ఈ శ్రామ్ పోర్టర్ లో ఎలా నమోదు చేసుకోవాలో వివరించారు. 186 మంది కార్మికులకు ఈ–శ్రమ్ కార్డ్స్ పంపిణీ చేశారు.

# జిల్లాలో నవంబర్ 28న DEAF అకౌంట్స్ యాక్టివేషన్ శిబిరం

## ఖాతాదారుల డబ్బు హక్కులను నిర్ధారించేందుకు ప్రత్యేక కార్యక్రమంలీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్రకుమార్

నంద్యాల, నవంబర్ 27:–భారత ప్రభు త్వం మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టిన "మీ డబ్బు?మీ హక్కు" (ఆపకీ పూజాజీ, ఆపకా అధికార్) జాతీయ ప్రచార భాగంగా, నంద్యాల జిల్లాలో నవంబర్ 28న కలెక్టరేట్ లోనిపిజిఆర్ఎస్హాలులోఒక రోజు ఆఇంఈ అకౌంట్స్ యాక్టివేషన్ క్యాంప్ నిర్వహించనున్నట్టు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్రకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఆర్థిక మంత్రిత్వశాఖలోనిఆర్థికసేవలవిభాగం,RBI, SEBI, IRDAI, IEPFA వంటి ప్రముఖ నియంత్రణ సంస్థల సంయుక్త సమన్వ యంతో దేశవ్యాప్తంగా నిర్వహించబడు తోంది. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకుల్లో 10 సంవత్సరాల పాటు ఉపయోగంలో లేని ఖాతాలను క్లెయిమ్ చేయని ఖాతాలుగా పరిగణించి వాటిలోని మొత్తాన్ని ఖీఃఎ నిర్వహించే డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ (ఆఇంఈ) కు బదిలీచేస్తాయని తెలిపారు. ఈ మొత్తాన్ని తిరిగి పొందేందుకు ఖాతాదారులు లేదా హక్కుదారులు సంబంధిత బ్యాంకుకు దరఖాస్తుతో పాటు ఐజఅ పత్రాలు సమర్పిం చడం ద్వారా తమ హక్కును పొందవచ్చని వివరించారు. నవంబర్ 28న జరిగే జిల్లా స్థాయి శిబిరంలో బ్యాంకులు ప్రజలకు ఆఇంఈ ఖాతాల వివరాలు, క్లెయిమ్ చేసే విధానం, అవసరమైన పత్రాలు వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించనున్నాయని ఆయన తెలిపారు. జిల్లాలో ఈ శిబిరం విజయవంతం కావడానికి బ్యాంకులు, ప్రజాప్రతి నిధులు, మీడియా ప్రతినిధులందరూ హాజరై సహకరించాలని రవీంద్రకుమార్ ఆ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## మోతీ జ్యూవెలర్స్ అధినేత జ్ఞాపకార్థం ఆర్టీసీకి ఆర్వో ప్లాంట్ వితరణ.







రామచంద్రపురం, నవంబర్ 27( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలోగల మోతీ జ్యువెలర్స్ అధినేత దివంగత మోతిలాల్ జైన్ స్మృతికి అంకితంగా రామచంద్రపురం ఆర్టీసీ డిపోలో ప్రయాణికుల దాహార్తి తీర్చాలనే సంకల్పంతో నిర్మించి వితరణ చేశారు . ఈ మేరకు గురువారం ఆయన సతీమణి కుసుమ జైన్ , కుమారులు సంజయ్ జైన్ , చంద్రిక జైన్ హితేష్ జైన్ వాణి జైన్ , మనవడు దర్శ జైన్ కుమార్తె షితల్ జైన్ విక్రమ్ జైన్ సౌజన్యంతో ఏపీఎస్ఆర్టీసీ రామచంద్రపురం డిపోలో ప్రయాణికులకు చల్లని తాగునీరు అందించాలనే సదుద్దేశంతో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను నిర్మించి వినియోగంలోకి తేవడం ఎంతో హర్షణీయమైన విషయం మని ఆర్టీసీ డిపో మేనేజర్ వేపకాయలు భాస్కరరావు కొనియాడారు.ఈ సేవా కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా డి పి టి ఓ రాఘవ కుమార్ చేతులు మీదుగా ప్రారంభించారుఈ సందర్భంగా డిపో మేనేజర్ పేపకాయల భాస్కర్ రావు తో పాటు ఆర్టీసీ సిబ్బంది , పలువురు ప్రయాణికులు హాజరై మోతీ జ్యువెలర్స్ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సంస్థ పట్ల ఆకుటుంబానికి ఉన్న ప్రత్యేక అభిమానాన్ని ప్రశంసిస్తూ, ఈ దాతృత్వానికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సుమారు 5 లక్షలు విలువచేసే ఆర్వో వాటర్ సదుపాయాన్ని కలిగించి సంస్థ పట్ల వారికి ఉన్న అభిమానాన్ని చల్లని మనసుతో ప్రయాణికులకు చల్లని నీరు ఏర్పాటు చేశారు అన్నారు ప్రయాణికుల సౌకర్యార్థం చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అందరూ పేర్కొంటూ, మోతీ జ్యువెలర్స్ కుటుంబానికి మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## అమరావతి పాఠశాల శాసనసభలో పాల్గొన్న సహర్షకు సత్కారం



కాజులూరు, నవంబర్ 26( శ్రీచక్ర) రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26 న అమరావతి శాసనసభలో పాఠశాల విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పాఠశాల శాసనసభ లో రామచంద్రపురం నియోజకవర్గం నుండి కాజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని యాళ్ళ సహర్ష పాల్గొని పాఠశాల గౌరవాన్ని ఇనుమడింపజేసినదని ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు భారత దేశ రాజ్యాంగ గొప్పదనం తెలియజేయడం కోసం ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఒక స్టూడెంట్ ను వారి సహపాఠ్య కార్యక్రమాలలో ప్రతిభ మరియు విద్యా ప్రగతి ఆధారంగా ఎంపిక చేయడం జరిగినదని వారందరితో నవంబర్ 26 న అమరావతిలో పాఠశాల అసెంబ్లీ ఏర్పాటు చేశారని అందులో మా పాఠశాల విద్యార్థిని సహర్ష మన నియోజకవర్గ ఎమ్. ఎల్. ఏ పాత్ర పోషించడం పాఠశాల కు గ్రామానికి గర్వకారణమని తెలియజేశారు. ఈ సందర్భంగా అమరావతిలో జరిగిన పాఠశాల అసెంబ్లీ లో పాల్గొన్న సహర్షను పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, మండల విద్యా శాఖాధికారులు ఎస్. డేవిడ్ మరియు పి.జాన్ లు, ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణ మూర్తి, పాఠశాల విద్యాదాత అన్యం శ్రీ రామ చంద్ర మూర్తి, గైడ్ టీచర్ గుత్తుల విజయ లక్ష్మి, స్టాఫ్ సెక్రటరీ కె.హరనాథ్, టీచర్స్ బాషా,కె.సత్య ప్రసాద్, లక్ష్మీ కామేశ్వరీ, బుజ్జి బాబు, సుబ్రహ్మణ్యం తదితరులు జ్ఞాపికతో సత్కరించి అభినందించారు.

## శ్రీ భీమేశ్వర స్వామి హుండీ లెక్కింపు

రామచంద్రపురం, నవంబర్ 27( శ్రీచక్ర)శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ద్రాక్షారామం దేవస్థానంలోగల హుండీలను గురువారం లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. 15-10-2025 నుంచి 27-11-2025 వరకు అనగా 43 రోజులకు గాను ఆలయ హుండీల ద్వారా ఆదాయం రూ.43,95,359/-రూపాయలు అన్నదానం హుండీ ద్వారా 52,682/-రూపాయిలు వచ్చినట్లు దేవస్థాన సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని ఒక ప్రకటనలో తెలియజేసారు .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ వి. సత్యనారాయణ పర్యవేక్షించగా ఓదురు గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి విత్తనాల శ్రీనివాస్ , గంగవరం గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి వి. బాలకృష్ణ , అర్చకులు, ద్రాక్షారామం పోలీసులు, సేవా సిబ్బంది, భక్తులు, ముప్పనపల్లి గణేష్ ,పెంకే సాంబశివ ,ఆళ్ల బుజ్జి , దవులూరి రామకృష్ణ , నవీన్ ,గ్రామ ప్రజలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.



# వైభవంగా మాస్టర్ ఓరియంటేషన్ కాంపిటేషన్


## ముఖ్య అతిథులుగా మంత్రి తండ్రి సత్యం, డీస్పీ రఘువీర్ హాజరు






రామచంద్రపురం, నవంబర్ 27( శ్రీచక్ర)నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నిర్వహించే మాస్టర్ ఓరియంటేషన్ కాంపిటేషన్ అమలాపురం జోన్ నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో భాగంగా స్థానిక రామచంద్రపురం నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ పి .సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సభలో ప్రిన్సిపల్ బోస్ మాట్లాడుతూ మాస్టర్ ఓరియంటేషన్ కాంపిటేషన్ వక్తృత్వ పోటీలో విద్యార్థులు తమ వాక్చాతుర్యము, ప్రజెంటేషన్ నైపుణ్యాలను ప్రదర్శించారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి రఘువీర్, డాక్టర్. జి. గిరి బాల ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సభను ఉద్దేశించి ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల కమ్యూనికేషన్, స్పీకింగ్ నైపుణ్యాలకు ఎంతగానో తోడ్పడుతుందని తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు తమ వక్తృత్వ నైపుణ్యాలను ప్రదర్శించడం తోపాటుగా సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. అనంతరం అమలాపురం జోన్ నారాయణ గ్రూప్ స్కూల్స్ ఏ.జీ.ఎం ఎన్ .శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా నేటి సమాజంలో విద్యార్థుల్లో ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్స్ డెవలప్మెంట్ కు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం జోన్ నారాయణ గ్రూప్ ప్రిన్సిపల్స్, రీజనల్ ఇన్చార్జెస్, సాఫ్ట్ స్కిల్ హెచ్.ఓ.డి వేదావతి , జోనల్ కోఆర్డినేటర్స్, ప్రిన్సిపల్స్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి గా నాగిరెడ్డి సతీష్ రావు.పలువురు అభినందనలు




రామచంద్రపురం, నవంబర్ 27 (శ్రీచక్ర)రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శిగా హాసన్ బాధ గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు నియమితులయ్యారు. ఈమేరకు గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి, రాష్ట్ర వ్యాప్తంగా కిసాన్ మోర్చకు చెందిన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు ఈ కార్యవర్గంలో రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావుకు రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శిగా అవకాశం దక్కింది.ఈవిషయాన్ని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.దీనికి సంబంధించిన ఉత్తర్వులు రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు నుండి అందినట్లు సర్పంచ్ ఈసందర్భంగా పేర్కొన్నారు.ఈసందర్బంగా సతీష్ రావు మాట్లాడుతూ బిజెపిలో చేరినప్పటి నుండి పార్టీ నిర్ణయించిన కార్యకలాపాలకు తాను విధిగా చేయడంతో ఆసేవలను అధిష్టానం గుర్తించి తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు ఇకపై పార్టీ పరంగా మరింత బాధ్యతగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి,అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నూతనంగా నిర్మించిన కిసాన్ మోర్చ కార్యదర్శి సతీష్ రావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా తనకు సహకరించిన ఎమ్మెల్సీ సోము వీర్రాజు,జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ,బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి,రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్,రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమ, అనకాపల్లి బిజెపి ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు,రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ,మండల బిజెపి నాయకులు తదితరులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశారు.అలోగే నూతనంగా నియమితులైన నాగిరెడ్డి సతీష్ రావు ని హాసన్ బాధ గ్రామప్రజలు, బిజెపి శ్రేణులు ఈసందర్భంగా అభినందించారు.

## "మహిళల రక్షణ మరియు భద్రత పై అవగాహన" బ్రాందీక్స్ కంపెనీలో మహిళా ఉద్యోగులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం



అనకాపల్లి, నవంబర్ 27(శ్రీ చక్ర):జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా పోలీసులు బ్రాందీక్స్ కంపెనీలో మహిళా ఉద్యోగుల కోసం మహిళా భద్రత, చట్టాలు, సైబర్ భద్రత వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ.శ్రీనివాసులు , ఇన్స్పెక్టర్ నీలిమ, వన్ స్టాప్ సెంటర్ ఎస్సై రాములమ్మ పాల్గొని కీలక సూచనలు అందించారు.కార్యక్రమంలో చర్చించిన ప్రధాన అంశాలు:మహిళా చట్టాలు ? మహిళా రక్షణకు సంబంధించిన నూతన క్రిమినల్ చట్టాలు, గృహహింస వంటి ముఖ్యమైన చట్టాలపై అవగాహన,పోక్సో చట్టం ? బాలికలపై నేరాలను నిరోధించడానికి ఉన్న నిబంధనలు, శిక్షలు,శక్తి యాప్ వినియోగం ? అత్యవసర సమయంలో పోలీసులు వెంటనే సహాయం అందించే విధానంసైబర్ క్రైమ్ ? ఆన్‌లైన్ మోసాలు, హరాస్‌మెంట్, సోషల్ మీడియాలో పాటించాల్సిన జాగ్రత్తలు.రోడ్డు భద్రత ? ఉద్యోగులకు, మహిళా కార్మికులకు అవసరమైన ట్రాఫిక్ నియమాలు.మాదక ద్రవ్యాల ముప్పు ? డ్రగ్స్ వాడకం వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలు; యువత ఓ ఉద్యోగులు దూరంగా ఉండాల్సిన అవసరం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు పోలీసు శాఖ చేపడుతున్న మహిళా భద్రతా చర్యలను అభినందిస్తూ, తమ హక్కులు మరియు రక్షణ నిబంధనలపై విలువైన అవగాహన పొందారు.

## అట్టహాసంగా వెన్నా హనుమారెడ్డి జన్మదిన వేడుకలు వెన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు



మార్కాపురం సెప్టెంబర్ 27 శ్రీ చక్రమార్కాపురం తీ వైఎస్ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, విహెచ్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి జన్మదిన వేడుకలుఘనంగాజరిగాయి.గురువారం మార్కాపురం మండలం దరిమడుగు లోని ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల అధ్యాపకులు,ఆధ్యాపకేతర సిబ్బంది నడుమ ఆయన జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, పలువురు వైకాపా నేతలు, ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధ్యాపకులు ఏర్పాటుచేసిన భారీ కేక్ ను విద్యార్థుల మధ్య కట్ చేశారు.కళాశాలలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని వెన్నా హనుమారెడ్డి ప్రారంభించారు.కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి తర్లుపాడు జెడ్పీటిసి వెన్నా ఇందిరా, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్ బాబు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## యనమదలలో జిల్లా మలేరియా అధికారి పరిశీలన



రామచంద్రపురం,నవంబర్ 27( శ్రీచక్ర) రామచంద్రపురం మండల పరిధిలో గల యనమదల గ్రామంతోపాటు కందులపాలెం శివారు ప్రాంతములలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు పర్యటించారు.ఈప్రాంతాలలో అనుమానిత డెంగ్యూ కేసులు నమోదు కావడంతో ఆయన ప్రాంతములను పరిశీలించారు. ఇక్కడ ప్రజలు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఇంటి పరిసర ప్రాంతాలలో దోమల అభివృద్ధికి దారితీసే నీటి నిల్వలను పరిశీలించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ప్రజలు ఫ్రైడే డ్రై డే ఖచ్చితముగా పాటించాలని తద్వారా దోమల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించవచ్చునని ఆయన పేర్కొన్నారు.దోమ కాటుతో వచ్చే మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ వ్యాధి, చికెన్ గున్యా, మెదడువాపు వంటి వ్యాధులు నివారించవచ్చునని తెలిపారు. అవుట్డోర్ ,ఇండోర్ స్ప్రేయింగ్ లను పరిశీలించారు. తదుపరి తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెల్ల ను సందర్శించి ల్యాబ్ నందు రక్త పరీక్ష వివరాలు పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ వి. స్వాతి భవాని , వి లక్ష్మి ప్రసన్న సబ్ యూనిట్ ఆఫీసర్ బిషప్ , డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు, డి వైకుంఠరావు ఎంపీహెఈఓ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఎమ్మార్వో ఆఫీస్ లో ఏసీబీ దాడులు..

**ఏసీబీ చిక్కినఅనకాపల్లి మండలం మారేడు పూడి,అక్కిరెడ్డిపాలెం విఆర్ఓ..**



అనకాపల్లి, నవంబరు 27(శ్రీ చక్ర): అనకాపల్లి జిల్లా,అనకాపల్లి మండలం అక్కిరెడ్డిపాలెం గ్రామం లో సాలాపు శ్రీను కు చెందిన వ్యవసాయ భూమి ముటేషన్ కొరకు 30 వేల లంచం డిమాండ్ చేసిన సూర్యనారాయణ..సంబంధిత బాధితుడు ఫిర్యాదు మేరకు నిఘవేసిన ఏసీబీ అధికారులు.అక్కిరెడ్డిపాలెం ఇంచార్జ్ విఆర్ఓగా పనిచేస్తున్న సూర్యనారాయణ 20000 రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్న ఏసీబీ అధికారులు..అనకాపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో కొనసాగుతున్న ఏసీబీ అధికారుల విచారణ..

## అనాధికారికంగా తరలిస్తున్న టేకు కలప స్వాధీనం..

జీలుగుమిల్లి నవంబర్ 27 (శ్రీ చక్ర)కొయ్యలగూడెం సమీపం లోని ఓ కోత మిషన్ నుంచి అనాధికారికంగా తెలంగాణ కు టేకు కలప ను తరలిస్తున్న ఆటోనుజీలుగుమిల్లిఅటవీ శాఖ చెక్ పోస్ట్ సిబ్బంది పట్టుకున్నట్లు జంగారెడ్డిగూడెంఅటవీ శాఖ రేంజ్ అధికారి దుర్గా కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొయ్యలగూడెం మండలంలోని పరింపూడి సమీపం లో ఉన్న కోత మిషన్ నుంచి తెలంగాణ రాష్ట్రం లోని మణుగూరు కి ట్రక్ ఆటో లో తరలిస్తున్న టేకు కలప ను జీలుగుమిల్లి అటవీ శాఖ చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది పట్టుకున్నట్లు తెలిపారు.పర్మిట్ తప్పు గా ఉండటం తో సరుకు ను సీజ్ చేసి గురువారం కేసు నమోదు చేసినట్లు అటవీ శాఖ రేంజ్ అధికారి దుర్గ కుమార్ తెలిపారు. ఈ తనిఖీ లలో సెక్షన్ అధికారి కె. రాంబాబు, చెక్ పోస్ట్ సిబ్బంది రాఘవ, రెహమాన్ లు పాల్గొన్నారు..




# టమోటా ధరలకు రెక్కలు



తిరుపతి, నవంబర్ 27,టమోటా ధరలకు రెక్కలు వచ్చాయి. ఉన్న పళంగా బంగారం లాగానే ధరలు పెరుగుతున్నాయి. మదనపల్లి మార్కెట్ లో కిలో రూ. 63 టమోటా ధర తలుకుతుండగా గత పది రోజులుగా క్రమేణ పెరుగుతున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా లోని పడమటి మండలాల్లో ప్రధాన ఆదాయ పంటగా టమోటా సాగు చేస్తున్న రైతులు ధర ఉన్న దిగుబడి లేక దిగాలు చెందుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని మదనపల్లి,తంబళ్లపల్లి పుంగనూరు పలమనేరు నియోజకవర్గాల్లోనే దాదాపు 10 వేల హెక్టార్లలో టమోటా సాగు చేసిన రైతులు దిగుబడి కూడా ఆశాజనకంగానే ఉంటుందని భావించారు. సీజన్ ముగుస్తున్న సమయంలో మొంథా తుఫాను, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా దిగుబడి తగ్గింది. వర్షాల వల్ల చీడ పురుగులతో తెగుళ్ల బెడద రైతులకు ఇబ్బందిగా మారడంతో పాటు దిగుబడి కూడా తగ్గేందుకు కారణమైంది.వర్షాల కారణంగా తేమశాతం అధికం కావడం, టమోటా మచ్చలు ఏర్పడడంతో పాటు పొలాల్లోనే కుళ్ళిపోతున్న పరిస్థితి నెలకొంది. దీంతో దిగుబడిపై ప్రభావం పడటం వల్ల మదనపల్లి మార్కెట్ కు దిగుబడి తగ్గింది. గతేడాది ఇదే సమయంలో రోజు సగటున దాదాపు 700 మెట్రిక్ టన్నుల టమోటా మదనపల్లి మార్కెట్ కు రాగా ప్రస్తుతం 150 మెట్రిక్ టన్నులకు దిగుబడి పడిపోయింది. మదనపల్లి సరిహద్దున ఉండే కర్ణాటక ప్రాంతంలోని కోలారు, చింతామణి, ముల్బాగల్ ప్రాంతాల నుంచి కూడా ఆశించిన మేర మదనపల్లి మార్కెట్ కు టమోటా దిగుబడి కాకపోవడంతో ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి.తగ్గట్టుగా మదనపల్లి మార్కెట్ లో టమోటా అందుబాటులో లేకపోవడం, మరోవైపు టమోటా కొనుగోలుకు బయట నుంచి ట్రేడర్లు కూడా ఆసక్తి చూపుతున్నడంతో మదనపల్లి మార్కెట్లో టమోటా కు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలోనే గత 10 రోజుల క్రితం రూ.10 పలికిన కిలో టమోటాధర ఇప్పుడు ఏకంగా రూ. 60 కు పైగానే ఉంటోంది. మొంథా తోపాటు వరుసతుఫానుల ప్రభావంటో కురుస్తున్న వర్షాలు కారణంగా టమోటా ధరలు పెరుగుతున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. తగ్గిన దిగుబడి తో నిన్న మదనపల్లి మార్కెట్ కు వచ్చిన 140 మెట్రిక్ టన్నుల టమోటా రాగా మొదటి రకం కిలో టమోటా ధర రూ. 52 నుంచి రూ.63 వరకు పలుకగా రెండో రకం ధర రూ. 33 నుంచి 50 లు దాకా పలికింది. దీంతో ధరలు ఆశాజనకంగా ఉన్న దిగుబడి టమోటా సాగు చేసిన రైతులను పెరుగుతున్న ధరలు ఊరించని పరిస్థితి నెలకొంది.

# పదో తరగతి పరీక్షలకు వంద రోజుల ప్లాన్

విజయవాడ, నవంబర్ 27, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఇంటర్మీడియట్ బోర్డు 'సంకల్ప్-2026' కార్యక్రమాన్ని చేపట్టింది. 50 రోజుల ప్రణాళికతో కూడిన షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు డైరెక్టర్ రంజిత్ బాషా విడుదల చేశారు. నవంబరు 24 నుంచి ఫిబ్రవరి 20 వరకు ఈ ప్రణాళిక అమలు చేయనున్నారు. సంకల్ప్ ప్రణాళిక ప్రకారం.. రోజూ ఉదయం 9.10 నుంచి 12.40 గంటల వరకు అన్ని సబ్జెక్టుల్లో బోధించని అంశాలను పూర్తి చేయాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 1.20 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రివిజన్, ఇతర టెస్టులు విద్యార్థులకు నిర్వహించాలి. డిసెంబరు 15 నుంచి 20 వరకు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఆ తర్వాత డిసెంబరు 22 నుంచి ఫిబ్రవరి 20 వరకు స్పెషల్ క్లాసులు ఉంటాయి. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జూనియర్ కాలేజీల్లో ఈ ప్రణాళికను అమలు చేయాలని ఇంటర్ బోర్డు సూచించింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2026 మార్చి 16 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు విద్యాశాఖ ఇటీవల షెడ్యూలు కూడా విడుదల చేసింది. షెడ్యూలు ప్రకారం పరీక్షలకు వంద రోజులు సమయం ఉంది. ఇప్పటికే పరీక్ష కేంద్రాల ఎంపిక, అక్కడ ఉన్న వసతులపై విద్యాశాఖాధికారులు పరిశీలన చేశారు. అవసరమైన చోట వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారు. గత ఏడాది ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఈసారి ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళుతున్నారు. దీంతో విద్యాశాఖ అధికారులు గతంలో కన్నా ఈ ఏడాది నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళికలు రూపొందించింది.ప్రతీరోజు తెల్లవారుజామున 4 గంటలకే నిద్రలేచి చదువుకోవాలి. ఏ సబ్జెక్టు అయినా రెండు లేదా మూడు భాగాలుగా విభజించుకోవాలి. పరీక్ష గడువు కాలాన్ని బట్టి కొంత సమయం రివిజన్‌కు కేటాయించి, మిగిలిన వాటిని పాఠ్యాంశాలు చదవడానికి కేటాయించాలి. రోజూ 20 నిమిషాల పాటు ధ్యానం చేయాలి. గత పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రాలు చదివి సాధన చేయాలి. చదివిన ప్రశ్నలను చూడకుండా రాయాలి. వేగంగా రాసే విధానం అలవాటు చేసుకోవాలి. బిట్‌పేపరుపై నిర్లక్ష్యం వదిలి క్షుణ్ణంగా చదవాలి. సందేహాలుంటే ఉపాధ్యాయులతో చర్చిస్తూ అనుమానాలు నివృత్తి చేసుకోవాలి.. ఈ మేరకు కార్యచరణతో వంద రోజుల ప్రణాళికను అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని అధికారులు సూచించారు. అలాగే వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు.



# పవన్ ఎందుకీ మౌనం



కడప, నవంబర్ 27, జనసేన అధినేత పవన్ కల్యాణ్ గత ఎన్నికలకు ముందు అధికారంలో లేరు. అప్పుడు వైసీపీ అధికారంలో ఉంది. అందుకే ఏ రకమైన విమర్శలు చేయడానికైనా ఎన్నికల సమయంలో వీలవుతుంది. కానీ వచ్చే ఎన్నికల నాటికి పవన్ చేతిలో ఉన్న పవర్ అస్త్ర మాత్రం పవర్ అయిపోయిందనే చెప్పాలి. ఇప్పుడు జగన్ ను విమర్శిస్తే కుదరదు. కేవలం కూటమి ప్రభుత్వంలో తాము చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించే చెప్పుకుని ప్రజల ముందుకు వెళ్లాలి. అతి అంత సులువు కాదు. ఎప్పుడైనా నెగిటివ్ వ్యాఖ్యలకు ఉన్న పాజిటివిటీ ప్రజల్లో పాజిటివ్ కామెంట్స్ కు ఉండదు. ఇది గత కొన్ని దశాబ్దాలుగా రాజకీయాలను చూస్తున్న వారికి ఎవరికైనా ఇలాగే అర్థమవుతుందిఅందుకే పవన్ కొత్త అస్త్రాన్ని అందుకోవాల్సి ఉంటుంది. ఒకవైపు జనసేన క్యాడర్ తో పాటు కాపు సామాజికవర్గం కూడా పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు. ఆ విషయంలో మాత్రం పవన్ కల్యాణ్ స్పష్టత ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఎందుకంటే ఇప్పటికే పలు మార్లు పవన్ కల్యాణ్ పదిహేనేళ్లు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటారని ప్రకటించారు. దీంతో ఆ అస్త్రం కూడా పవన్ చేతులో లేదు. ఇక కూటమి ప్రభుత్వం రెండోసారి ఎన్నికైతే అభివృద్ధి కొనసాగుతుందని చెప్పి ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. అది చప్పగా ఉంటుంది. తప్పించి ప్రజలకు రుచించదు. జగన్ ను విమర్శించినా, వైసీపీ పాలనలో లోపాలను ఎత్తి చూపినా అవుట్ డేటెడ్ అవుతాయి. అందులోనూ విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలోనూ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలోనూ చివరకు రాజధాని అమరావతి రైతుల అవస్థల విషయంలోనూ పవన్ కల్యాణ్ మౌనంగా ఉండటం కొంత ఇబ్బందికరంగా మారనుంది. ఇక ఆయన నిజాయితీపరుడైనా సొంత పార్టీ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడటంతో పాటు టీడీపీ అనుకూల మీడియాలోనూ వ్యతిరేక వార్తలు వస్తుండటంతో ఇప్పుడు పవన్ కల్యాణ్ జనం వద్దకు వెళ్లాలంటే ఏం చేయాలన్న దానిపై కొంత తర్జనభర్జన పడుతున్నారు. అయితే ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండటంతో అనేక విషయాలు కలిసి వస్తాయని నమ్ముతున్నారు. అన్నీ కలసి వచ్చి తమను రెండోసారి అధికారంలోకి తెస్తాయని భావిస్తున్నారు. మరి జరుగుతుందన్నది చూడాలి.

రైతుల కోసం వ్యూహంఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాధ్యతగా వ్యవహరిస్తారు. మాట్లాడేటప్పుడు కూడా జాగ్రత్తగా ఉంటారు. తాను కూటమిలో కీలక భాగస్వామి అని.. తన మాటే చెల్లుబాటు అవుతుందని ఎన్నడూ చెప్పరు. అయితే ఈ విషయంలో జనసైనికులు భిన్నంగా ఉంటారు. తమ నేత వల్లే కూటమి అధికారంలోకి వచ్చిందని మాట్లాడుతుంటారు. అయితే ఆ మాటలు కూటమికి ఇబ్బందికరం అని పవన్ కళ్యాణ్ కు తెలుసు. అందుకే అటువంటి వ్యాఖ్యలకు దూరంగా ఉంటారు పవన్ కళ్యాణ్. తాజాగా కోనసీమలో కొబ్బరి రైతుల సమస్యలను స్వయంగా పరిశీలించారు పవన్ కళ్యాణ్. అక్కడ ఉప్పు నీటితో కొబ్బరి పంటకు నష్టం జరుగుతుందని తెలిసి పరామర్శకు వెళ్లారు. ఇలా వెళ్లే క్రమంలో చాలా బాధ్యతగా మాట్లాడారు. తాను ఇప్పటికిప్పుడు సమస్యను పరిష్కరించే ముఖ్యమంత్రి హోదాలో లేనన్న విషయాన్ని గుర్తు చేసి.. సీఎం చంద్రబాబుతో చర్చించి మంచి నిర్ణయం తీసుకుంటానని రైతులకు హామీ ఇచ్చారు.వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు వ్యవస్థలను వెంటాడుతున్నాయని పవన్ కళ్యాణ్ ఆవేదనతో ఉన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలకు డబ్బులు ఇస్తే చాలదని.. వారు పడుతున్న సమస్యలకు పరిష్కార మార్గం చూపించాల్సిన అవసరం ప్రభుత్వం పై ఉందని అభిప్రాయపడ్డారు. తద్వారా గత ప్రభుత్వం కేవలం సంక్షేమ పథకాలను అమలు చేసి పాలనను గాలికి వదిలేసిందని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. తద్వారా గత ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు పవన్ కళ్యాణ్. ఈ క్రమంలో వెంటనే తాను పరిష్కార మార్గం చూపించే ప్రయత్నం చేస్తానని అతిగా హామీ కూడా ఇవ్వలేదు.అయితే తాను సీఎం హోదాలో లేనని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించిన క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రంగంలోకి దిగింది. పవన్ కళ్యాణ్ సీఎం పదవి ఆశిస్తున్నారని ప్రచారం చేస్తోంది. వాస్తవానికి గత ప్రభుత్వం కోనసీమ కొబ్బరి రైతుల సమస్యలను పట్టించుకోలేదన్నది పవన్ ఆవేదన. సీఎం చంద్రబాబుతో చర్చించి ఆ సమస్యకు పరిష్కారం మార్గం చూపుతానని చెప్పే క్రమంలో బాధ్యతగా మాట్లాడారు పవన్ కళ్యాణ్. అయితే పవన్ కళ్యాణ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై చేసిన విమర్శలు మరిచి.. ఎంత మాత్రం తాను సీఎం పదవిలో లేనని చెప్పిన మాటను హైలెట్ చేస్తోంది. అయితే కూటమి మరో 15 సంవత్సరాల పాటు కొనసాగుతుందని పవన్ చెప్పిన మాటను ఆయన అక్షరాల పాటిస్తున్నారు. మొన్న ఆ మధ్యన ఉమ్మడి చిత్తూరు జిల్లాకు వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలకు సంబంధించిన ఫోటోలు కూడా తీశారు. ఇప్పుడు గత ప్రభుత్వ వైఫల్యాలను అధిగమించే క్రమంలో.. సీఎం చంద్రబాబుతో చర్చించి పరిష్కార మార్గం చూపుతామని చెప్పారు. మొత్తానికైతే పవన్ కళ్యాణ్ చాలా బాధ్యతతో మెలుగుతున్నారు.

# చేతికొస్తున్నపంటలకు దక్కని మద్దతు ధరలు

తిరుపతి, నవంబర్ 27, ఆంధ్రప్రదేశ్‌లో రైతులు పంట చేతికి వచ్చిన ప్రతీ సారి ఇబ్బంది పడుతున్నారు. మొదట తోతాపురి మామిడి కాయలకు డిమాండ్ లేక ఆందోళన చెందారు. తర్వాత ఉల్లి పంట పరిస్థితి అదే. ఇప్పుడు అరటి పంటలకూ డిమాండ్ ఉండటం లేదు. గత ఆర్థిక సంవత్సరంలో తోతాపురి మామిడి రైతులు ధరలు పడిపోవడంతో రూ.1,000 కోట్ల నష్టం చవిచూశారు. సెప్టెంబర్‌లో ఉల్లి ధరలు పడిపోయి, కర్నూల్, కడప జిల్లాల్లో రైతులు పంటను పారబోశారు. ఇప్పుడు అరటి పంటలకూ అదే పరిస్థితి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో 18 ముఖ్య ఆహార పంటల్లో మామిడి, ఉల్లి, అరటి ప్రధానమైనవి. 2024-25లో మామిడి పంటలు అధిక ఉత్పత్తి ధర తగ్గుబాటు కారణంగా రైతులు భారీ నష్టం చవిచూశారు. ప్రభుత్వం కొంత సాయం చేసింది. సెప్టెంబర్‌లో ఉల్లి రైతులకు అదే సమస్య వచ్చింది.ఇప్పుడు అరటి రైతులు గగ్గోలు పెడుతున్నారు. డిమాండ్ , ఎగుమతులు తగ్గడం, లోకల్ మార్కెట్ స్థిరత్వం లేకపోవడం వల్ల ధర పడిపోయాయి. 2025లో ఆంధ్రలో హార్టికల్చర్ పంటలు 30 శాతం పెరిగింది. కానీ మద్దతు ధర విధానం సరిగ్గా లేకపోవడం వల్ల రైతులు లాభాలు పొందలేకపోతున్నారు. ఫలితంగా, రైతుల ఆదాయం 40 శాతం తగ్గిందని చెబుతున్నారు. సెప్టెంబర్ 2025లో ధరల పతనంతో రూ.50,000/ హెక్టారుకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. - 24,000 మంది రైతులు ప్రయోజనం పొందారు. నవంబర్ 2025లో మార్కెట్ ధరలు మెరుగుపడ్డాయి. జూలై 2025లో కేంద్రం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ఆమోదించి తోతాపురి రైతులకు రూ.1,490 క్వింటాల్ మద్దతు ధర నిర్ణయించింది. రాష్ట్రం రూ.4 కేజీ సబ్సిడీ మొత్తం రూ.260 కోట్లు ఇచ్చింది. అక్టోబర్ 2025లో రూ.172.84 కోట్లు 37,881 మంది రైతుల అకౌంట్లలో జమ చేశారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో రైతులు ప్రధానంగా ప్రయోజనం పొందారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రైతు పథకాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభించడం వంటి చర్యలు ప్రకటించింది. అరటి పంటలకు ఊఖ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామనిప్రకటించారు. కానీ, ఇదంతా పేపర్ల మీదనే ఉన్నాయని రైతుల వరకూ వెళ్లడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం డిమాండ్ ఉన్న పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెబుతుంది. ఇన్‌పుట్ సబ్సిడీలు, కోల్డ్ స్టోరేజ్ సమస్యలు ఉండటంతో రైతులు మధ్యవర్తుల చేతిలో మోసపోతున్నారు. 2025లో హార్టికల్చర్ పంటలకు 1500 కోట్లు బడ్జెట్ కేటాయించినప్పటికీ, గ్రౌండ్ లెవల్‌లో అమలు జరగడం లేదు. పంటలు అనూహ్యంగా ఎక్కువగా పండటం వల్ల ఇతర చోట్ల డిమాండ్ తగ్గిపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయి. ప్రభుత్వం ఎంత సాయం చేసినా రైతులు మాత్రం నష్టపోతూనే ఉన్నారు.

# జగనన్న ప్రభల తీర్ధానికి గుర్తింపు

కాకినాడ, నవంబర్ 27,ఆంధ్రప్రదేశ్‌లో జరిగే జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమ్మతి తెలిపారని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాల్లో.. జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని నిర్వహిస్తారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ ఉత్సవానికి రాష్ట్ర పండుగగా ప్రకటిస్తే.. కోనసీమ ప్రాంత ఆధ్యాత్మిక, పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుంది.ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగలలో జగ్గన్నతోట ప్రభల తీర్థానికి ప్రత్యేక స్థానం ఉంది. వందల ఏళ్లుగా తెలుగు సంస్కృతికి చిహ్నంగా ఈ పండుగ నిలుస్తోంది. అయితే జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం చంద్రబాబు సమ్మతించారని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ మేరకు మలికిపురం గ్రామానికి వచ్చిన ఆయనకు స్థానికులు వినతిపత్రం అందించారు.స్థానికుల వినతిపై స్పందించిన మంత్రి దుర్గేష్.. లక్షల మంది భక్తుల కోలాహలం మధ్య ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించే ఈ ప్రభల తీర్థానికి 450 సంవత్సరాల ఘనచరిత్ర ఉందని గుర్తుచేశారు. ఈ విషయంపై ఇప్పటికే ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో పాటు సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. దీనికి సీఎం చంద్రబాబు కూడా సమ్మతి తెలిపారన్నారు.డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ఏటా సంక్రాంతి పర్వదినాల్లో.. జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని నిర్వహిస్తారు. పంట కాలువల సవ్వడి నడుమ సంక్రాంతి కనుమ రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. దాదాపు 450 ఏళ్లు చరిత్ర కలిగిన ఈ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని ప్రజలు ఎప్పటినుంచో ఆకాంక్షిస్తున్నారు. దేశం మొత్తంలో.. ఏకాదశరుద్రులు ఒకేచోట కొలువుతీరేది జగ్గన్నతోట ప్రభల ఉత్సవంలోనే. రాష్ట్రంలో అత్యంత ఎత్తయిన ప్రభలు అంబాజీపేట మండలంలోనే తయారు చేస్తారు.ఈ జగ్గన్నతోట ప్రభల ఉత్సవం విశిష్టత గురించి గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ సభ్యులు రాసిన లేఖల ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ తెలుసుకున్నారు. అనంతరం ప్రధాని 2020లో తన సందేశాన్ని పంపించారు. 2023లో ఢిల్లీలో నిర్వహించిన గణతంత్ర వేడుకలో జగ్గన్నతోట ప్రభల తీర్థం శకటాన్ని ప్రదర్శించారు. ఈ ప్రభల గురించి ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించడం విశేషం. ఈ ఏడాది పర్యాటకశాఖ ఈవెంట్స్-ఫెస్టివల్ వెబ్‌సైట్‌లో ఈ ఉత్సవం చోటు దక్కించుకోవడం గమనార్హం. అంతేకాకుండా పదోతరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో.. జగ్గన్నతోట ప్రభల తీర్థం ప్రాధాన్యత, ప్రాచుర్యాన్ని వివరించారు.జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్రపండుగగా గుర్తిస్తే.. కోనసీమ ప్రాంతం ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. దేశవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు దక్కుతుంది. పర్యాటకులు కూడా ఎక్కువ సంఖ్యలో రావడానికి ఆస్కారం ఏర్పడుతుంది. ఇక రాష్ట్ర పండుగగా గుర్తిస్తే.. ఈ ఉత్సవం మరింత వైభవంగా జరపడానికి.. ఉత్సవానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తారు. అంతేకాకుండా పదకొండు గ్రామాల్లో కొలువుదీరిన ఏకాదశ రుద్రుల ఆలయాలు మరింత అభివృద్ధి చెందుతాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు.. ఆలయాల వద్ద ప్రధానంగా తాగునీరు, వైద్యశిబిరాలు, పారిశుద్ధ్యం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయొచ్చు.

# టీడీపీలో పంచాయితీలు

కడప, నవంబర్ 27, తెలుగుదేశం పార్టీకి ఈసారి ఏంటో కానీ అధినాయకుడు ఒకవైపు లాగుతుంటే.. ఎమ్మెల్యేలు మరొక వైపు లాగుతున్నారు. ముఖ్యంగా ఈ టర్మ్ లో మాత్రం టీడీపీని దారుణంగా నష్టపరుస్తుంది ఖచ్చితంగా ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే. ఎందుకంటే గతంలో ఇలాంటి పరిస్థితులు ఉండేవి కావు. తమ నియోజకవర్గంలో ఏదైనా సమస్యలున్నా అధినాయకత్వంతో చెప్పుకునే వారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. నాయకత్వం మాట పెడచెవిన పెట్టి తాము అనుకున్నది మీడియా ముందు చెప్పేస్తున్నారు. దీంతో టీడీపీకి భారీగా డ్యామేజీ అవుతుంది. తాజాగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజులు రెడ్డి కూడా అలాంటి కోవలోకి వెళ్లినట్లే కనిపిస్తుంది. అసలే రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందని వైసీపీ చేస్తున్న విమర్శలకు వరదరాజులు రెడ్డి వంత పాడినట్లుంది.. ప్రొద్దుటూరులో బంగారం వ్యాపారాలకు కొదవలేదు. బంగారం దుకాణాలు లెక్కకు మించి ఉన్నాయి. అయితే బంగారం వ్యాపారులను బెదరించి పోలీసులు ప్రయివేటు పంచాయతీలు చేస్తున్నారని సాక్షాత్తూ ప్రొద్దుటూరు టీడీపీ ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి పోలీసులపై ఫైర్ అవ్వడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశంగా మారింది. రాజకీయం కోసం బంగారం వ్యాపారులకు అండగా ఉండటంలో తప్పులేదు. కానీ అదే సమంయంలో ప్రభుత్వంలో ఉన్న సమయంలో పోలీసులపై నెగిటివ్ కామెంట్స్ చేయడం ఇప్పుడు హాట్ హాట్ గా మారింది. బంగారు వ్యాపారి శ్రీనివాసులును అన్యాయంగా అరెస్ట్ చేశారని, ఏడు కోట్ల రూపాయల అప్పు వసూళ్లలో పోలీసులు ప్రమేయం ఉందని వరద రాజులు రెడ్డి చెప్పారు తమ విధులను మానేసి ప్రయివేటు పంచాయతీలు చేయడం, సివిల్స్ తగాదాల్లో తలదూర్చడమేంటని అధికార పార్టీ ఎమ్మెల్యేనే ప్రశ్నించడం ఇప్పుడు వైసీపీకి కలసి వచ్చింది. పోలీసుల వ్యవహార శైలిని టీడీపీ ఎమ్మెల్యేలే తప్పుపడుతున్నారంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు. ఇక వైసీపీ సంగతి పక్కన పెడితే అసలు అధికారంలో ఉన్నప్పుడు ఏదైనా జరిగితే అది ఉన్నతాధికారుల దృష్టికో, జిల్లా ఇన్ ఛార్జి మంత్రికో చెప్పి పరిష్కరించుకోవాలని, లేకుంటే హైకమాండ్ ను సంప్రదించాలని, అంతేకాని ఇలా మీడియా సమావేశాలు పెట్టి పోలీసుల తీరును విమర్శించడం కేవలం హోం మంత్రిత్వ శాఖకు మాత్రమే కాదు...చంద్రబాబు సర్కార్ పైన కూడా పడుతుందన్నది ఈ పెద్దాయనకు తెలియదా? అంటే తెలుసు. ఎందుకు తెలియదు. అయినా అన్నారంటే డోన్ కేర్ అన్నమాటేగా.

## తుపాన్‌గా బలపడిన సెన్యార్ తీవ్రవాయుగుండం..

,విశాఖపట్టణం, నవంబర్ 27, నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక, హిందూ మహాసముద్రం మీదుగా అల్పపీడనం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.ఇది రాబోయే 12 గంటల్లో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ తీవ్రఅల్పపీడనంగా మారే అవకాశం ఉందంది. ఆ తదుపరి 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వివరించింది. మలక్కా జలసంధి ప్రాంతంలో సెన్యార్ తుపాన్ గా బలపడిన తీవ్రవాయుగుండం. ఈ తుపానుకు 'సెన్యార్'గా నామకరణం చేశారు. 24 గంటల తర్వాత క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. విశాఖపట్నం, కొనసీమ, ఉత్తర తమిళనాడు ప్రాంతాల్లో 5 నుంచి 10 సెం.మీ. వర్షపాతం నమోదు కావొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. తమిళనాడులో పలు జిల్లాలకు అలర్ట్ ప్రకటించారు. మలక్కా జలసంధి ప్రాంతాల్లో తీవ్రవాయుగుండం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ ఈరోజు తుపానుగా బలపడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించింది.అల్పపీడనం, తుపాను ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు (నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2) కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వరి కోతలు జోరుగా సాగుతున్న క్రమంలో వెంటనే కుప్పలు వేసుకోవాలని విపత్తుల నిర్వహణ శాఖ సూచించింది.పండిన ధాన్యాన్ని తడవకుండా భద్రపరచుకోవాలని, తడిసిన గింజలు మొలకెత్తకుండా, నాణ్యత కోల్పోకుండా జాగ్రత్త పడాలి సూచించింది. రంగుమారకుండా ఉండేందుకు పూర్తిగా పట్టాలతో కప్పి ఉంచాలని అన్నదాతలకు సూచించింది.

# స్పోర్ట్స్ న్యూస్

# టీమిండియా ఓటమికి ఆ రెండే కారణాలు..!

## హెడ్‌కోచ్ గంభీర్‌కు మద్దతు ప్రకటించిన సునీల్ గవాస్కర్..

భారత టెస్ట్ క్రికెట్ ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నది. గతేడాది న్యూజిలాండ్ క్లీన్‌స్వీప్ చేసిన విషం తెలిసిందే. తాజాగా దక్షిణాఫ్రికాపై 2-0 తేడాతో వైట్‌వాష్‌కు గురైంది. ఈ క్రమంలో టీమిండియా, హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో టీమిండియా మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ స్పందించారు. టెస్ట్ సిరీస్‌లలో ప్రత్యర్థి జట్లు భారత్ కంటే మెరుగ్గా కష్టపడ్డాయని.. ఫలితంగా ప్రయోజనం పొందాయన్నారు. ఓ టీవీ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు భారత పరిస్థితులకు అనుగుణంగా తమను తాము ముందే సిద్ధం చేసుకున్నాయని, దాంతో రాణించాయన్నారు. భారత్‌కు రాక ముందు న్యూజిలాండ్ శ్రీలంకలో ఆడిందని.. అక్కడి పిచ్‌లు, వాతావరణం వారికి ఉపయోగపడిందన్నారు.దక్షిణాఫ్రికా ఏ జట్టు భారత్‌లో ఇండియా-ఏతో మ్యాచ్ ఆడిందని.. ఇందులోని ఆటగాళ్లకు ఇక్కడి పరిస్థితుల గురించి తెలిసిందన్నారు. భారత జట్టు ఓటమికి ప్రధాన కారణం అదేనన్నారు.





భారత జట్టును రెండు ఫార్మాట్ల మధ్య పదే పదే తిప్పడం వల్ల ఆటగాళ్లలో అలసట పెరుగుతోందన్నారు. టెస్ట్ క్రికెట్‌కు అవసరమైన సన్నద్ధత పొందకుండా నిరోధించబడుతుందన్నారు. ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ ఆడిన సమయంలో వన్డే సిరీస్ అవసరం లేదని.. ఎదుకంటే 2027లో వన్డే ప్రపంచకప్ జరుగుతుందన్నారు. అయినా భారత్ షెడ్యూల్‌ను ఫాలో కావాల్సి వచ్చిందన్నారు. ఇవన్నీ మార్కెట్ శక్తులన్ని.. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ మార్కెట్ అని.. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఉన్న జట్లు టీమిండియాను ఆహ్వానిస్తాయన్నారు. అలా చేయడం వల్ల టెస్ట్ క్రికెట్ కోసం సన్నద్ధతపై ప్రభావం చూపుతుందన్నారు. భారత్ డొమెస్టిక్ సీజన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆస్ట్రేలియా డొమెస్టిక్ సీజన్‌లో పర్యటనకు వెళ్లదని.. మనం సైతం అలా విదేశాలకు వెళ్లకూడదన్నారు.2026లో ౨20 ప్రపంచ కప్ భారత్‌లో జరుగనుందని.. ఇకపై భారత్ దృష్టి వైట్‌బాల్ క్రికెట్‌పైకి మళ్లుతుందన్నారు. టెస్టుల్లో వరుస ఓటముల నేపథ్యంలో గంభీర్‌పై వస్తున్న విమర్శల సైతం సునీల్ గవాస్కర్ స్పందించారు. హెడ్‌కోచ్‌కు మద్దతుగా నిలిచారు. ఓటమికి కోచ్‌ను బాధ్యుడిని చేయడం అన్యాయమన్నారు. కోచ్ కోవలం జట్టును సిద్ధం చేయగలడని.. తన అనుభవంతో ఆటగాళ్లకు కేవలం సలహాలు మాత్రమే ఇవ్వగలడని.. మైదానంలో రాణించాల్సింది ఆటగాళ్లేనన్నారు. గంభీర్‌ను బాధ్యుడిని చేయాలని అడుగుతున్న వారికి తాను ఒకటే ప్రశ్న అడుగుతున్నానని.. గంభీర్ కోచింగ్‌లో భారత్ చాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ గెలిచినప్పుడు మీరేం చేశారని నిలదీశారు. అప్పుడు గంభీర్‌కు జీవితకాలం కాంట్రాక్ట్ ఇవ్వాలని అడిగారా? అంటూ సూటిగా ప్రశ్నించారు. జట్టు ఓడిపోయినప్పుడు కోచ్‌ను తప్పుపట్టడం అలవాటుగా మారిందని గవాస్కర్ మండిపడ్డారు. ఇదిలా ఉండగా.. భారత జట్టు దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచుల వన్డే, ఐదు మ్యాచుల టీ20 సిరీస్ ఆడనున్నది.

# చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతూనే ఐసీసీ మెగా టోర్నీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైన రెండో ప్లేయర్‌గా నిలిచాడు. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి రోహిత్ శర్మను ప్రచారకర్తగా ఐసీసీ నియమించడంతో హిట్‌మ్యాన్‌కు ఈ అరుదైన గౌరవం దక్కింది. గతంలో 2011 వన్డే ప్రపంచకప్‌కు క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యాడు. సచిన్ ఆ టోర్నీ ఆడుతూనే ప్రచారకర్తగా వ్యవహరించాడు.టీ20 ప్రపంచ కప్ చరిత్రలో మాత్రం రోహిత్ శర్మ ఒక్కడే ఈ ఫీట్ సాధించాడు. మరే ఆటగాడు కూడా ఈ ఘనతను అందుకోలేదు. అంతేకాకుండా ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైన నాలుగో భారత ఆటగాడిగా కూడా రోహిత్ శర్మ నిలిచాడు. గతంలో యువరాజ్ సింగ్(2024 టీ20 ప్రపంచకప్), మహేంద్ర సింగ్ ధోనీ(2021 టీ20 ప్రపంచకప్), సచిన్ టెండూల్కర్(2016 టీ20 ప్రపంచకప్) ప్రచారకర్తలుగా వ్యవహరించారు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ షెడ్యూల్ గత మంగళవారం విడుదలైన సంగతి తెలిసిందే. ఈ షెడ్యూల్ ప్రకటన కార్యక్రమానికి ఐసీసీ ఛైర్మెన్ జైషాతో పాటు రోహిత్ శర్మ, టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, భారత మహిళల కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ మెగా టోర్నీ బ్రాండ్ అంబాసిడర్‌గా రోహిత్ శర్మను నియమిస్తున్నట్లు జై షా ప్రకటించారు. 9 టీ20 ప్రపంచకప్‌లు ఆడిన రోహిత్ శర్మ కంటే గొప్ప రాయబారి ఎవరూ లేరని జై షా కొనియాడారు. రోహిత్ శర్మను బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా పేర్కొన్నారు.'భారత్, శ్రీలంక వేదికగా జరగనున్న అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ టోర్నీకి రోహిత్ శర్మను బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. టీ20 ప్రపంచకప్ 2024 ఛాంపియన్ టీమ్ సారథి కావడంతో పాటు గత 9 టీ20 ప్రపంచకప్‌లు ఆడిన రోహిత్ శర్మ కంటే గొప్ప బ్రాండ్ అంబాసిడర్ మరొకరు లేరు.'అని జై షా ట్వీట్ చేశారు.ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచకప్ జరగనుండగా.. అమెరికాతో భారత్ తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ముంబై వేదికగా ఫిబ్రవరి 7న ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. భారత్, పాకిస్థాన్‌తో పాటు నమీబియా, యూఎస్ఏ, నెదర్లాండ్స్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. దాయాదుల పోరు ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా జరగనుంది.



# కన్నీటి పర్యంతమైన రిషభ్ పంత్, గంభీర్!

టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా మరో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. వరుసగా రెండో ఏడాది సొంతగడ్డపై క్లీన్ స్వీప్ అయ్యింది. సౌతాఫ్రికాతో బుధవారం ముగిసిన రెండో టెస్ట్‌లో టీమిండియా 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే పరుగుల పరంగా టీమిండియాకు అతిపెద్ద ఘోర పరాజయం ఇది. దాంతో సౌతాఫ్రికా ఈ రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్ట్ సిరీస్ విజయాన్నందుకుంది.549 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భాగంగా 27/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌లో 140 పరుగులకే కుప్పకూలింది. భారత బ్యాటర్లలో రవీంద్ర జడేజా(87 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 54) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో సిమన్ హర్మర్(6/37) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించగా.. కేశవ్ మహరాజ్(2/37) రెండు వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్, సీనర్ ముత్తుసామి తలో వికెట్ తీసారు.టీమిండియా పరాజయం ఖాయమైన క్షణం తాత్కలిక కెప్టెన్ రిషభ్ పంత్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ఉబికి వస్తున్న దు:ఖాన్ని రిషభ్ పంత్ ఆపుకునే ప్రయత్నం చేశాడు. కన్నీళ్లను తుడుచుకుంటూ కనిపించాడు. మరోవైపు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా తీవ్ర బాధలో కనిపించాడు. ఈ ఓటమిని ఈ ఇద్దరూ ఏ మాత్రం జీర్ణించుకోలేకపోయారు. ఈ ఇద్దరూ బాధపడుతూ ఉన్న ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.మ్యాచ్ అనంతరం బ్రాడ్‌కాస్టర్‌తో రిషభ్ పంత్ భావోద్వేగంగానే మాట్లాడాడు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోకపోవడంతోనే ఓటమిపాలయ్యామని చెప్పాడు. ఈ ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని మరింత మెరుగవుతామని తెలిపాడు.మరోవైపు గౌతమ్ గంభీర్ ఈ ఓటమికి తనతో సహా జట్టులోని ప్రతీ ఒక్కరు నిందలు పడాల్సిందేనని అభిప్రాయపడ్డాడు. హెడ్ కోచ్‌గా తన భవితవ్యాన్ని బీసీసీఐ నిర్ణయిస్తుందని చెప్పాడు. జట్టు కంటే ఎవరూ ఎక్కువ కాదని తాను తరుచూ చెబుతూ ఉంటానని గుర్తు చేశాడు. అయితే తన హయాంలోనే ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్‌తో పాటు ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా టెస్ట్ సిరీస్ సమం చేసుకుందని తెలిపాడు.






# స్మృతి మంధానకు మద్దతుగా జెమిమా కీలక నిర్ణయం.





న్యూఢిల్లీ: తన స్నేహితురాలు స్మృతి మంధానకు మద్దతుగా భారత మహిళా జట్టు స్టార్ బ్యాటర్ జెమిమా రోడ్రిగ్స్ కీలక నిర్ణయం తీసుకుంది. తన ప్రియుడు పలాశ్ తో జరగాల్సిన వివాహాన్ని మంధాన వాయిదా వేసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తన స్నేహితురాలి పెళ్లి కోసం వచ్చిన జెమిమా రోడ్రిగ్స్..మంధానకు మద్దతుగా నిలిచింది. ప్రస్తుతం చిঃঃఒ (మహిళల బిగ్ బాష్ లీగ్)లో ఆడుతున్న జెమిమా.. మంధాన పెళ్లి వేడుకకు హాజరైయ్యేందుకు ఇండియాకు వచ్చింది. ఇప్పుడు పెళ్లి క్యాన్సిల్ అయిన బాధలో ఉన్న మంధానకు అండగా ఉండేందుకు జెమిమా.. చిঃঃఒ నుండి వైదొలిగింది. ఈ విషయాన్ని జెమిమా ప్రాతినిథ్యం వహిస్తున్న బ్రిస్బేన్ హీట్స్ ప్రకటించింది. బిగ్ బాష్ లీగ్ 2025 సీజన్‌లోని చివరి నాలుగు మ్యాచ్ లు ఆడేందుకు జెమిమా తిరిగి రావడం లేదని తెలిపింది. తెల్లారితే పెళ్లి జరగాల్సి ఉండగా.. సడెన్ గా తన వివాహాన్ని మంధాన వాయిదా వేయడం సంచలనంగా మారింది. మొదట అనారోగ్యం కారణంగా మంధాన తండ్రిని ఆస్పత్రిలో చేర్పించారని.. అయన కోలుకున్న తర్వాతనే పెళ్లి చేసుకోవాలని స్మృతి తన వివాహాన్ని వాయిదా వేసినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత తన కాబోయే భర్త పలాశ్ కూడా అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చేరినట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతలో పలాశ్, మరో అమ్మాయితో డేటింగ్ చేస్తున్నట్లు తెలియడంతోనే స్మృతి, అతనితో పెళ్లిని క్యాన్సిల్ చేసుకున్నట్లు నెట్టింట ప్రచారం జరుగుతోంది. అంతేకాదు, ప్రీవెడ్డింగ్ ఫోటోలు, వీడియోలను మంధాన తన అకౌంట్ నుంచి డిలీట్ చేయడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. అయితే, ఈ వివాహం ఎందుకు ఆగిపోయిందో ఇప్పటివరకు ఎవరి నుంచి సరైన సమాధానం రాలేదు. దీంతో సోషల్ మీడియాలో రకరకాల వర్తాలు ప్రచారం జరుగుతున్నాయి.

# గౌతమ్ గంభీర్ పై బిసిసిఐ కీలక ప్రకటన..

ముంబయి: సౌతాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత జట్టు వైట్ వాష్‌కు గురికావడంతో కోచ్ గౌతమ్ గంభీర్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. న్యూజిలాండ్, సౌతాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్ ల్లో భారత జట్టు వైట్ వాష్‌కు గురికావడంతో హెడ్ కోచ్‌ను పదవి నుంచి గంభీర్ ను తొలగించాలని క్రికెట్ అభిమానులు, క్రికెట్ పండితులు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. రెండో టెస్టులో ఓటమి తరువాత బర్సపారా క్రికెట్ స్టేడియంలో గౌతమ్ గంభీర్ ను కోచ్ పదవి నుంచి తొలగించాలని క్రికెట్ అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గంభీర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మహమ్మద్ సిరాజ్‌తో పాటు సహాయ సిబ్బంది వారిస్తున్న అభిమానులు ఆగలేదు. గంభీర్ హెడ్ కోచ్ పదవి నుంచి తొలగించాలని సోషల్ మీడియాలో ఆయనకు వ్యతిరేకంగా క్రికెట్ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ప్రెస్ మీట్‌లో కూడా బిసిసిఐదే తుది నిర్ణయమని గంభీర్ చెప్పిన విషయం తెలిసిందే. గంభీర్ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోబోమని బిసిసిఐ సీనియర్ అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. జట్టులో పెద్ద ఎత్తున మార్పుల చేయాలని బోర్డు భావిస్తోందన్నారు. జుట్టు కూర్పు సరిగా లేదని, టి20ల ఆధారంగా జట్టులోకి ఆటగాళ్లను తీసుకోవద్దని డిమాండ్లు వినిపిస్తున్నాయి.




# ప్రపంచకప్ విన్నర్‌కు జాక్‌పాట్.. కోట్లు కుమ్మరించిన యూపీ వారియర్స్!

వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2026 మెగా వేలంలో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మకు జాక్‌పాట్ ధర దక్కింది. వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీలో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచిన దీప్తి శర్మను తన పాత ఫ్రాంచైజీ యూపీ వారియర్స్ రూ.3.20 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది.దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న డబ్ల్యూపీఎల్ తొలి మెగా వేలంలో ఆర్‌టీఎమ్ (రైట్ టు మ్యాచ్) కార్డు ద్వారా దీప్తి శర్మను యూపీ వారియర్స్ రిటైన్ చేసుకుంది. రూ.50 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చిన దీప్తి శర్మ కోసం ఢిల్లీ క్యాపిటల్స్ బిడ్ వేయగా.. ఇతర ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు. అయితే యూపీ వారియర్స్ రైట్ టు మ్యాచ్ కార్డ్ ఉపయోగించడంతో ఢిల్లీ క్యాపిటల్స్ దీప్తి శర్మ కోసం రూ.3.20 కోట్లతో బిడ్ వేసింది. ఆ ధరను చెల్లించేందుకు యూపీ వారియర్స్ అంగీకరించడంతో దీప్తి శర్మ ఆ జట్టు సొంతమైంది.గత సీజన్‌లో దీప్తి శర్మకు యూపీ వారియర్స్ రూ. 2.60 కోట్లు చెల్లించింది. కానీ మెగా వేలానికి ముందు రిటైన్ చేసుకోకుండా వదిలేసిన యూపీ వారియర్స్ చివరకు రూ.3.20 కోట్లకు ఆర్‌టీఎమ్ ద్వారా తిరిగి జట్టులోకి తీసుకుంది .డబ్ల్యూపీఎల్ చరిత్రలో ఇదే తొలి ఆక్షన్ కాగా.. మల్లికా సాగర్ ఆక్షనీర్‌గా వ్యవహరిస్తోంది. ఆస్ట్రేలియా క్రికెటర్ అలీసా హీలీతో మెగా వేలం ప్రారంభం కాగా.. ఆమెను తీసుకోవడానికి ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు. దాంతో ఆమె తొలి రౌండ్‌లో అన్‌సోల్డ్‌గా నిలిచింది. ప్రస్తుతం అలీసా హీలీ గాయంతో బాధపడుతుండటంతో ఫ్రాంచైజీలు ఆమెను పట్టించుకోలేదని తెలుస్తోంది.న్యూజిలాండ్ ప్లేయర్ సోఫీ డివైన్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.2 కోట్లకు కొనుగోలు చేయగా.. కివీస్‌కే చెందిన అమెలియా కేర్‌ను ముంబై ఇండియన్స్ రూ.3 కోట్లకు తీసుకుంది. భారత పేసర్ రేణుకా సింగ్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.60 లక్షలకు కొనుగోలు చేసింది. ఇంగ్లండ్ ప్లేయర్ సోఫీ ఎక్లిస్టోన్‌ను రూ.85 లక్షలకు యూపీ వారియర్స్ ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా రిటైన్ చేసుకుంది. సౌతాఫ్రికా కెప్టెన్ లారా వొల్వార్ట్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 1.10 కోట్లకు కొనుగోలు చేసింది.




# ఒక సంవత్సరంలోపు శిశువు ఆహారంలో ఇవి ఉండాలి



తల్లులందరూ బిడ్డ గురించి ఆందోళన చెందుతారు. ఏం తింటే బాగుంటుంది, ఏ ఆహారంలో చిన్న పిల్లలకు సరైన పౌష్టికాహారం అందుతుంది అని ఆలోచిస్తూనే రోజు గడిచిపోతుంది.సంవత్సరంలోపు పిల్లల్లో పాలు కడుపుని నింపుతాయి, కానీ శిశువు పెద్దయ్యాక తన ఆహారాన్ని మార్చడం ప్రారంభిస్తుంది. పిల్లలలో దంతాల సగటు వయస్సు 8-12 నెలలు. దంతాలు రావటం ఆరంభంమైన తర్వాత శిశువు, ఘనమైన ఆహారాన్ని కొరికి నమలడం కూడా పెరుగుతుంది. ఆహారపు అలవాట్లు ఏర్పడతాయి. ఒక సంవత్సరం వయస్సులో, పిల్లలు కొంచెం కొంచెం తినడం ప్రారంభిస్తారు. ఈ సమయంలో వారు కొత్త ఆహారాన్ని పరిచయం చేయాలి. ఈ కథనం నుండి మీరు మీ ఒక సంవత్సరపు శిశువుకు సరిగ్గా ఎలాంటి ఆహారం ఇవ్వగలరో తెలుసుకోండి.1) కీరకాయఒక సంవత్సరపు శిశువుకు దోసకాయ సరైన ఆహారం. పొడవుగా కోసి బిడ్డకు ఇవ్వండి. దోసకాయ శిశువు యొక్క శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది, ఎందుకంటే ఇది శిశువు నమలడం సామర్థ్యాన్ని సృష్టిస్తుంది.చలికాలంలో వెల్లుల్లి తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసా?చలికాలంలో వెల్లుల్లి తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసా?2) బ్రోకలీ, క్యారెట్లుబ్రోకలీలో విటమిన్ సి మరియు ఫైబర్ ఉంటాయి. మీరు శిశువుకు ఉడకబెట్టిన బ్రొకోలీ అందివ్వవచ్చు. అది అతని కడుపు నింపుతుంది. బ్రోకలీ పిల్లల కళ్లకు మంచిది. ఒక సంవత్సరం పాపకు ఇవ్వాల్సిన మరో మంచి వెజిటేబుల్ క్యారెట్. క్యారెట్లను ఉడకబెట్టి, తేలికగా ఇవ్వండి, ఆపై దానిని శిశువుకు తినిపించండి. మీరు కూడా అదే విధంగా చిలగడదుంపలను ఇవ్వవచ్చు.మహిళలూ! ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి... ఇది ఎయిడ్స్ సంకేతం!మహిళలూ! ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి... ఇది ఎయిడ్స్ సంకేతం!3) బీన్స్బ్లాక్ బీన్స్, కిడ్నీ బీన్స్, వైట్ బీన్స్ వంటివి బేబీకి పెట్టవచ్చు. ఏదైనా బీన్ పోషణలో సమృద్ధిగా ఉంటుంది, ఇందులో ఫైబర్ కూడా ఉంటుంది. దీన్ని బాగా ఉడకబెట్టి పేస్ట్ లాగా చేస్తే, అది ఎంత త్వరగా జీర్ణమవుతుందో అంతే వేగంగా కడుపు నింపుతుంది.ఏజీణణవతీఎ ఎవజీ: చలికాలంలో బెల్లం టీ తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి..ఏజీణణవతీఎ ఎవజీ: చలికాలంలో బెల్లం టీ తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి..4) పెరుగు / పాలుశిశువుకు ఒక సంవత్సరం వయస్సు ఉన్నప్పుడు, వారికి తల్లిపాలు ఇవ్వడం ప్రారంభిస్తుంది. పూర్తి కొవ్వు పాలు ఇవ్వవచ్చు. పెరుగు ఇవ్వడం ప్రారంభించండి. పెరుగు కడుపుకు మంచిది మరియు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.5) అరటిఅరటిపండు మృదువుగా ఉండటంతో, శిశువుకు ఆహారం ఇవ్వడం సౌకర్యంగా ఉంటుంది. అరటిపండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అరటిపండ్లతో పాటు మామిడి పండ్లు, స్ట్రాబెర్రీలను కూడా తినవచ్చు.6) అవకాడోఅవోకాడో ఒక సంవత్సరం శిశువుకు మంచి పండు. అవకాడో శిశువు యొక్క గుండె మరియు మెదడు అభివృద్ధికి సహాయపడుతుంది.7) వోట్మీల్వోట్మీల్ ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఖనిజాలు, కొవ్వులు, విటమిన్లు కలిగి ఉంటుంది. అప్పుడు మీ బిడ్డకు వోట్మీల్ ఎంత ముఖ్యమైనదో మీరు అర్థం చేసుకుంటారు. పాలు లేదా నీటితో తయారు చేయండి. మీరు మీ పిల్లలకు అల్పాహారం లేదా మధ్యాహ్నం వోట్మీల్ ఇవ్వవచ్చు.8) ఆహార ధాన్యాలుఏదైనా తృణధాన్యాలు శిశువుకు ప్రయోజనకరంగా ఉంటాయి. అల్పాహారం కోసం బియ్యం, బార్లీ, ఓట్స్ పిల్లలకు ఇవ్వవచ్చు. వీటిలో ఫైబర్, కార్బోహైడ్రేట్లు ఉంటాయి. మీరు కార్న్‌ఫ్లేక్స్‌ను పాలలో కూడా నానబెట్టవచ్చు.9) పప్పులుపప్పులు ప్రోటీన్ యొక్క గొప్ప మూలం. పప్పుల సూప్ శిశువుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఐదు మిశ్రమ పప్పులు మిక్స్ చేసి ఉడికించి బిడ్డకు పెట్టండి. తక్కువ ఉప్పుతో ఉడికించి తినిపించడానికి ప్రయత్నించండి.10) కూరగాయల సూప్మీరు క్యారెట్, బీన్స్, బంగాళదుంపలు, బ్రోకలీతో సూప్ చేయవచ్చు. సూప్ కడుపు నింపడంతో, కూరగాయలలో ఫైబర్ మరియు విటమిన్లు శిశువు శరీరంలోకి వెళ్తాయి.11) సోయాబీన్స్పిల్లలకు చేపలు లేదా మాంసం తినిపించని వారు సోయాబీన్స్ ఇవ్వవచ్చు. మాంసాహారం మాదిరిగానే సోయాబీన్స్‌లోనూ ప్రొటీన్ ఉంటుంది. అయినప్పటికీ, చిన్న పిల్లలు తరచుగా సోయాబీన్స్ నమలలేరు. మీరు వారికి పావు భాగం ఇవ్వవచ్చు.12) చికెన్ మరియు చేపలుమీరు శిశువుకు ఒక మృదువైన చికెన్ ముక్కను ఇవ్వవచ్చు. చికెన్ యాంటీబయాటిక్ రహితంగా ఉందని నిర్ధారించుకోండి. బేబీ చేపను తేలికగా వేయించి ఇవ్వండి. నూనె ఎక్కువగా వాడకూడదు. చేపల కూర కూడా ఇవ్వొచ్చు.అంతే కాకుండా బచ్చలికూరతో మల్టీగ్రెయిన్ బ్రెడ్, ఖిచూరీ చేసి ఉప్మా చేసి బిడ్డకు తినిపించవచ్చు. పిల్లలకు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని ఎల్లప్పుడూ తినిపించడానికి ప్రయత్నించండి. బయటి ఆహారం ఇవ్వడం వల్ల కడుపు సమస్యలు వస్తాయి.

# చలికాలంలో వెల్లుల్లి తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసా?

వెల్లుల్లి ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించే ఒక ముఖ్యమైన మసాలా. ఇందులోని ఔషధ గుణాలు మనకు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. ప్రపంచంలో ముఖ్యంగా శీతాకాలంలో ఎక్కువగా వినియోగించే సుగంధ ద్రవ్యాలలో వెల్లుల్లి ఒకటి. చలికాలం చాలా శ్వాస, జీర్ణక్రియ మరియు రోగనిరోధక సమస్యలను కలిగిస్తుంది. వెల్లుల్లి, కొన్ని విధాలుగా, దాని క్రియాశీల పదార్థాల కారణంగా ఈ రుగ్మతలను నివారించడంలో సహాయపడుతుంది. ఒక అధ్యయనం ప్రకారం, పౌండ్‌లోని ప్రధాన బయోయాక్టివ్ సమ్మేళనం అయిన అల్లిసిన్, యాంటీబయాటిక్, యాంటీఆక్సిడెంట్, కార్డియోప్రొటెక్టివ్ మరియు యాంటీమైక్రోబయల్ వంటి అనేక చికిత్సా ప్రయోజనాలను కలిగి ఉంది. అల్లిసిన్ ప్రధానంగా వెల్లుల్లిని ఒలిచేటప్పుడు లేదా చూర్ణం చేసేటప్పుడు సక్రియం చేయబడుతుంది. పౌండ్‌లో కాల్షియం, ఐరన్, ఫాస్పరస్, మెగ్నీషియం, సెలీనియం, పొటాషియం, విటమిన్ సి, విటమిన్ బి6, ఫోలేట్, కోలిన్ మరియు బీటా కెరోటిన్ వంటి అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాలు కూడా ఉన్నాయి. ఈ వ్యాసంలో, శీతాకాలంలో వెల్లుల్లి ఎలా సహాయపడుతుందో మీరు తెలుసుకోవచ్చు. దగ్గు మరియు కఫంతో పోరాడుతుంది దగ్గు మరియు కఫంతో పోరాడుతుంది ఒక అధ్యయనం ప్రకారం, వెల్లుల్లి శక్తివంతమైన యాంటీవైరల్ మరియు యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంది. చలికాలంలో ఎక్కువగా వచ్చే దగ్గు మరియు జలుబు క్రిములతో పోరాడడంలో ఈ లక్షణాలు గొప్పగా సహాయపడతాయి. వెల్లుల్లి ఒక ముఖ్యమైన మసాలా మరియు అనేక ఆహారాలలో చేర్చబడుతుంది. అయినప్పటికీ, కొంతమంది జలుబు మరియు దగ్గు చికిత్స మరియు నివారణలో రోగనిరోధక శక్తిని పెంచడానికి వెల్లుల్లి సప్లిమెంట్లను ఉపయోగిస్తారు. ఒక సంవత్సరంలోపు శిశువు ఆహారంలో ఇవి ఉండాలిఒక సంవత్సరంలోపు శిశువు ఆహారంలో ఇవి ఉండాలి రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది ఇమ్యునోమోడ్యులేటింగ్ ప్రభావాలను కలిగి ఉండటానికి వెల్లుల్లి సిఫార్సు చేయబడింది. ఎందుకంటే ఇందులోని అల్లిసిన్ రోగనిరోధక వ్యవస్థ యొక్క హోమియోస్టాసిస్‌ను నిర్వహించడానికి సహాయపడుతుంది. చలికాలంలో చల్లటి ఉష్ణోగ్రతలు రోగ నిరోధక శక్తిని తగ్గించి శరీరంలోకి క్రిములు సులభంగా చొరబడతాయని నిపుణులు చెబుతున్నారు. మిత్రుల శరీరంలో తెల్ల రక్త కణాల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి మరియు క్రిములు వ్యాప్తి చెందకుండా నిరోధిస్తుంది. చలికాలంలో చల్లటి లేదా వేడి నీళ్లతో తలస్నానం చేయడం మంచిదాచిచలికాలంలో చల్లటి లేదా వేడి నీళ్లతో తలస్నానం చేయడం



మంచిదా శరీరంలో వేడి పుట్టిస్తుంది శరీరంలో వేడి పుట్టిస్తుంది శీతాకాలంలో తక్కువ ఉష్ణోగ్రతలు గుండె, జీర్ణ మరియు శ్వాసకోశ సమస్యలు మరియు మరణాన్ని కూడా పెంచుతాయి. ఆయుర్వేదం ప్రకారం, వెల్లుల్లిలో తామసి మరియు రాజసిక్ లక్షణాలు ఉన్నాయి. అవి మసాలా యొక్క కఠినమైన లక్షణాల ద్వారా నిర్ణయించబడతాయి. పౌండ్ యొక్క క్షారత శరీర వేడిని మరియు పిత్తాన్ని పెంచుతుంది మరియు శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. వెల్లుల్లి రక్తాన్ని శుద్ధి చేయడంలో మరియు రక్త ఉత్పత్తిని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను పెంచడానికి మరియు వేడిని అందించడానికి కూడా సహాయపడుతుంది. మహిళలూ! ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి... ఇది ఎయిడ్స్ సంకేతం!మహిళలూ! ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి... ఇది ఎయిడ్స్ సంకేతం! అలర్జీలతో పోరాడుతుంది అలర్జీలతో పోరాడుతుంది వెల్లుల్లి యొక్క యాంటీ-అలెర్జీ ప్రభావాలను ఒక అధ్యయనం పేర్కొంది. ఇది ఒక రకమైన వెల్లుల్లి. ఇది అనేక వృద్ధాప్య ప్రక్రియలతో ఆకుపచ్చ వెల్లుల్లి రెబ్బలకు చికిత్స చేయడం ద్వారా తయారు చేయబడింది. వెల్లుల్లి రెబ్బలలోని ఇథైల్ అసిటేట్, బీటా-హెక్సోసామినిడేస్ మరియు ఎఔఈ-ఉల్లా యాంటీ-అలెర్జీ ప్రభావాలను కలిగి ఉంటాయి, ఇవి వాటి విడుదలను అణిచివేసేందుకు సహాయపడతాయి. అందువలన ఆస్తమా వంటి రోగనిరోధక-మధ్యవర్తిత్వ అలెర్జీ ప్రతిచర్యలను నివారిస్తుంది. సాధారణంగా శీతాకాలంలో దీని తీవ్రత పెరుగుతుంది. హెక్సోసామినిడేస్ మరియు ఎఔఈ రెండూ శరీరంలో తాపజనక కారకాల పెరుగుదలకు కారణమవుతాయి. ఇది అలెర్జీ ప్రతిచర్యలకు దారితీస్తుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది ఒక అధ్యయనం ప్రకారం, సీరం కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాద కారకాల్లో శీతాకాలం ఒకటి. సీజన్‌లో అధికంగా ఆహారం తీసుకోవడం మరియు శారీరక శ్రమ లేకపోవడం వల్ల ఇది సంభవించవచ్చు. చుట్టుపక్కల ఉన్న చల్లని ఉష్ణోగ్రతలను ఎదుర్కోవటానికి, ప్రజలు సాధారణంగా శరీర ఉష్ణోగ్రతను నిర్వహించడానికి మరియు బహిరంగ శారీరక శ్రమను తగ్గించడానికి వారి ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటారు. ఈ చర్యల వల్ల వారి శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగి గుండె జబ్బులు వస్తాయి. వెల్లుల్లి పొటాషియం మరియు మెగ్నీషియం కారణంగా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది మరియు గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. మంచి జీర్ణక్రియను నిర్వహిస్తుంది మంచి జీర్ణక్రియను నిర్వహిస్తుంది మన శరీరం చాలా కాలం పాటు చల్లని ఉష్ణోగ్రతలకు గురైనప్పుడు, అది శక్తిని మరియు వేడిని నిల్వ చేయడానికి జీర్ణక్రియతో సహా శరీరంలోని జీవక్రియను నెమ్మదిస్తుందని నిపుణులు అంటున్నారు. వెల్లుల్లి అత్యంత ప్రాచుర్యం పొందిన జానపద నివారణలలో ఒకటి. ఇది జీర్ణక్రియను క్రమబద్ధీకరించడానికి మరియు సంబంధిత సమస్యలను నివారిస్తుంది. ఇది సులభంగా జీర్ణం కావడానికి శరీరం యొక్క జీవక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. పంటి నొప్పిని నివారిస్తుంది పంటి నొప్పిని నివారిస్తుంది చలికాలంలో నోరు, చిగుళ్ల సమస్యలు ఎక్కువగా ఉంటాయి. చల్లని వాతావరణంలో శరీర ఉష్ణోగ్రత తగ్గడం వల్ల రక్తప్రసరణ తగ్గుతుంది. నోటి నరాలపై ఒత్తిడిని కూడా పెంచుతుంది. ఇది పంటి నొప్పికి దారి తీస్తుంది. పౌండ్ యొక్క ఆల్కలీనిటీ దంత ప్రాంతాలకు రక్త సరఫరాను పెంచడానికి సహాయపడుతుంది. అదే సమయంలో దాని శోథ నిరోధక చర్య నొప్పి మరియు వాపు తగ్గిస్తుంది. అల్లిసిన్ ఉండటం వల్ల పీరియాంటైటిస్ మరియు దంత క్షయం ప్రమాదాన్ని కూడా వెల్లుల్లి తగ్గించడంలో సహాయపడుతుంది. చివరి గమనిక చివరి గమనిక శీతాకాలపు వ్యాధులను నియంత్రించడానికి మరియు నిరోధించడానికి వెల్లుల్లి ఒక అద్భుతమైన మసాలా. ఈ అద్భుతమైన ఆహారాన్ని మీ ఆహారంలో చేర్చుకోండి మరియు ఆరోగ్యంగా ఉండండి.

# చలికాలంలో పసుపును ఆహారంలో ఎందుకు చేర్చుకుంటారో తెలుసా? మిస్ అవ్వకండి...!

భారతీయ వంటకాల్లో మీరు కనుగొనగలిగే అద్భుత సుగంధ ద్రవ్యాలలో పసుపు ఒకటి. పసుపులో లభించే కర్కుమిన్ యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ వైరల్ లక్షణాలను కలిగి ఉంది మరియు ఇది సహజ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పసుపు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు క్యాన్సర్ మరియు అల్జీమర్స్ వ్యాధిని నివారిస్తుందని శాస్త్రీయంగా నిరూపించబడింది.పసుపును మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఈ తీవ్రమైన చలికాలంలో పసుపును మీ ఆహారంలో చేర్చుకోవడం చాలా ముఖ్యం మరియు ఇది అనేక అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. చలికాలంలో పసుపును ఆహారంలో చేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ఈ పోస్ట్‌లో చూడవచ్చు.శారీరక దుర్వినియోగంపసుపు భూమిపై కనిపించే సహజ అద్భుత ఔషధం. దీని వైద్యం లక్షణాలు సాధారణ చలికాలపు సైనస్‌లు, కీళ్ల నొప్పులు, అజీర్ణం మరియు జలుబు మరియు దగ్గు. తక్షణ ఉపశమనం కోసం, మీరు పాలు మరియు టీ వంటి పానీయాలలో చిటికెడు పసుపును జోడించవచ్చు. పసుపును ప్రతిరోజూ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది.మహిళలూ! ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి... ఇది ఎయిడ్స్ సంకేతం!మహిళలూ! ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి... ఇది ఎయిడ్స్ సంకేతం!టాక్సిన్స్ ను తొలగిస్తుందిఈ శీతాకాలంలో మనం తరచుగా అనారోగ్యకరమైన వస్తువులను వెతుక్కుంటూ వెళ్తాము. దానికి ప్రతిఫలం " బరువు పెరగడం" అని పిలుస్తాము, అది సీజన్ చివరిలో గుర్తించబడని ఆరోగ్య సమస్యలు కావచ్చు. కాలేయ పనితీరును మెరుగుపరచడంలో కామెర్లు చాలా దోహదపడతాయి. పసుపు అనేది యాంటీఆక్సిడెంట్, ఇది శరీరం లోపల నుండి ప్రయోజనం పొందుతుంది.



కఠినమైన శీతాకాలం నుండి తప్పించుకోవడానికి, మీరు కొవ్వులు మరియు ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తినాలి. మనం వేడి పానీయాలను కూడా తీసుకుంటాము, ఇవి తీపి కానీ జీర్ణవ్యవస్థకు అంతరాయం కలిగిస్తాయి. పసుపు ఆహారానికి రుచిని జోడిస్తుంది మరియు జీర్ణక్రియకు సహాయపడుతుంది. పసుపు తినడం వల్ల మీ చర్మం ఆరోగ్యకరమైన మెరుపును ఇస్తుంది ఎందుకంటే ఇది శరీరంలోని టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది.ఏజీణణవతీఎ ఎవజీ: చలికాలంలో బెల్లం టీ తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి..ఏజీణణవతీఎ ఎవజీ: చలికాలంలో బెల్లం టీ తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి..జ్వరంశీతాకాలం ప్రారంభం ఫ్లూ సీజన్ ప్రారంభాన్ని సూచిస్తుంది. చాలా ఆసియా కుటుంబాలలో, పసుపు పాలు సహజ ఔషధం. చాలా మంది గర్భిణీ స్త్రీలు తేలికపాటి జ్వరం కోసం పసుపు పాలలో సౌకర్యాన్ని కోరుకుంటారు. కామెర్లు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లను తొలగిస్తుంది మరియు గొంతు నొప్పికి ఉపశమనాన్ని అందిస్తుంది.ఆరెంజ్ ఎక్కువగా తినడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయో మీకు తెలుసా?ఆరెంజ్ ఎక్కువగా తినడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయో మీకు తెలుసా?వైరల్ ఇన్ఫెక్షన్లను తరిమికొడుతుందిచలికాలం చాలా వైరల్ ఇన్ఫెక్షన్లు వ్యాపించే సమయం. జలుబు మరియు ఫ్లూ మన జీవితాలను శాశ్వతంగా వెంటాడే వ్యాధులు. ఇవి గోవిట్-19 వంటి వ్యాధి అంత తీవ్రమైనవి కానప్పటికీ, చికిత్స చేయకుండా వదిలేస్తే అది అదే విధమైన నష్టాన్ని కలిగిస్తుంది మరియు తీవ్రమైన అసౌకర్యాన్ని కలిగిస్తుంది. పసుపు టీ తాగడం లేదా పాలలో పసుపు కలుపుకోవడం వల్ల మీ ఆరోగ్యానికి అద్భుతాలు చేస్తాయి. ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు వైరల్ ఇన్ఫెక్షన్ల యొక్క అన్ని ప్రమాదాల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచుతుంది.బ్రోన్కైటిస్చలికాలంలో జలుబు, దగ్గు సర్వసాధారణం. కానీ ఇది చాలా కాలం పాటు కొనసాగితే అది ఖచ్చితంగా ఆందోళన కలిగించే అంశం. మీరు తరచుగా బ్రోన్కైటిస్ యొక్క దీర్ఘకాలిక సమస్యను ఎదుర్కొంటుంటే, పసుపును ఉపయోగించి ఈ ఇంటి నివారణను ప్రయత్నించండి. ఉదయం గోరువెచ్చని నీటిలో 1 టేబుల్ స్పూన్ పసుపు తీసుకోండి. ఇది శ్లేష్మం కరిగిపోతుంది మరియు రద్దీని తగ్గిస్తుంది.ఇతర ప్రయోజనాలుపసుపు ఇంట్లో ఏడాది పొడవునా ఇష్టపడే విషయం. ఇది మంచి మసాలా మాత్రమే కాదు, వైద్యం చేసే పదార్థం కూడా. కృత్రిమ రుచులు మరియు రసాయనాలు మన ఆహార సమూహాలలో భాగం కాబట్టి, పసుపుతో ఈ సుగంధాలను ఉపయోగించడం మంచిది. ముఖ్యమైన నూనెల యొక్క వైద్యం లక్షణాలు, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి మరియు అల్జీమర్స్ చికిత్సకు పురాతన కాలంలో చాలా కాలంగా ప్రసిద్ది చెందాయి.

# ఆరోగ్యకరమైన చర్మాన్ని పొందడానికి స్ట్రాబెర్రీ ఫేస్ ప్యాక్ ఉపయోగించండి

విటమిన్లు పుష్కలంగా ఉండే స్ట్రాబెర్రీ పేరు వినగానే మీకు జామ్‌లు, మిల్క్‌షేక్‌లు, ఐస్‌క్రీమ్‌లు, కేక్‌లు మరియు చాక్లెట్ ఫ్లేవర్డ్ డెజర్ట్‌లు గుర్తుకు వస్తాయి. స్ట్రాబెర్రీలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అయితే స్ట్రాబెర్రీలు చర్మానికి కూడా చాలా మేలు చేస్తాయని మీకు తెలుసా? ఆరోగ్యకరమైన చర్మాన్ని పొందడానికి, వివిధ రకాల స్ట్రాబెర్రీ ఫేస్ ప్యాక్‌లు అత్యంత ప్రభావవంతమైనవి. స్ట్రాబెర్రీలు యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి, ఇవి కాలిన గాయాలకు చికిత్స చేయడంతో పాటు, హానికరమైన జు కిరణాల నుండి చర్మాన్ని కాపాడతాయి మరియు వృద్ధాప్య సంకేతాలను కూడా నివారిస్తాయి. స్ట్రాబెర్రీలో ఉండే ఆల్ఫా-హైడ్రాక్సిలిక్ యాసిడ్ మరియు సాలిసిలిక్ యాసిడ్, మృత చర్మ కణాలను తొలగిస్తుంది, మొటిమల సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. గ్లోయింగ్ స్కిన్ కోసం స్ట్రాబెర్రీ ఫేస్ ప్యాక్స్ గ్లోయింగ్ స్కిన్ కోసం స్ట్రాబెర్రీ ఫేస్ ప్యాక్స్ 1) స్ట్రాబెర్రీ మరియు బేసన్ ఫేస్ ప్యాక్ ఈ ప్యాక్ చేయడానికి, ఒక టేబుల్ స్పూన్ బేసన్, ఒక టేబుల్ స్పూన్ స్ట్రాబెర్రీ గుజ్జు మరియు ఒక టేబుల్ స్పూన్ రోజ్ వాటర్ మిక్స్ చేసి పేస్ట్ చేయండి. తర్వాత ఆ పేస్ట్‌ను ముఖానికి పట్టించి 30-40 నిమిషాల పాటు ఉంచి చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. బేసిన్‌లో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి, ఇది చర్మాన్ని లోతుగా శుభ్రపరుస్తుంది. బేసిన్‌లోని జింక్ బ్యాక్టీరియాతో పోరాడుతుంది. బేసిన్ చర్మంలో అదనపు నూనెను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఫలితంగా, చర్మం మృదువుగా మారుతుంది. మరోవైపు, స్ట్రాబెర్రీలతో బేసన్ మిక్స్ చేయడం వల్ల మొటిమల సమస్య తొలగిపోతుంది మరియు చర్మం కాంతివంతంగా మరియు మృదువుగా ఉండటానికి సహాయపడుతుంది. ఉత్తమ ఫలితాల కోసం ఈ ప్యాక్‌ని వారానికి ఒకసారి ఉపయోగించండి. :చలికాలంలో చల్లటి లేదా వేడి నీళ్లతో తలస్నానం చేయడం మంచిదాచిచలికాలంలో చల్లటి లేదా వేడి నీళ్లతో తలస్నానం చేయడం మంచిదా 2) స్ట్రాబెర్రీ మరియు ఫ్రెష్ క్రీమ్ మాస్క్ 2) స్ట్రాబెర్రీ మరియు ఫ్రెష్ క్రీమ్ మాస్క్ ఈ మాస్క్‌ను తయారు చేయడానికి, స్ట్రాబెర్రీ ప్యూరీతో ఒక పరిమాణంలో తాజా క్రీమ్ లేదా పెరుగు మరియు ఒక టీస్పూన్ తేనెను కలిపి పేస్ట్ చేయండి. ఈ పేస్ట్‌ను మీ ముఖంపై 10 నిమిషాలు అలాగే ఉంచి, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. జిడ్డుగల చర్మం కోసం, ఈ మాస్క్‌ను తయారు చేయడానికి తాజా క్రీమ్‌కు బదులుగా పెరుగును ఉపయోగించండి. మొటిమలను తగ్గించడంలో ఈ మాస్క్ చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. :ఆ కార్యంలో పాల్గొంటే ఎయిడ్స్ వస్తుందా?:ఆ కార్యంలో పాల్గొంటే ఎయిడ్స్ వస్తుందా? 3) స్ట్రాబెర్రీ మరియు చాక్లెట్ మాస్క్ 3) స్ట్రాబెర్రీ మరియు చాక్లెట్ మాస్క్ ఈ మాస్క్ చేయడానికి,



స్ట్రాబెర్రీ పురీలో ఒక టీస్పూన్ కోకో పౌడర్ మరియు కొద్దిగా తేనె కలిపి పేస్ట్ చేయండి. తర్వాత ఈ పేస్ట్‌ను ముఖానికి పట్టించి 15 నిమిషాల పాటు ఉంచి గోరువెచ్చని నీటితో బాగా కడిగేయాలి. ఈ మాస్క్ చర్మాన్ని మృదువుగా మార్చడంతోపాటు చర్మకాంతిని పెంచడంలో సహాయపడుతుంది. వర్షాకాలంలో మీ పాదాలను మరింత జాగ్రత్తగా చూసుకోండి.. వర్షాకాలంలో మీ పాదాలను మరింత జాగ్రత్తగా చూసుకోండి.. 4) తేనె మరియు స్ట్రాబెర్రీ ఫేస్ మాస్క్ 4) తేనె మరియు స్ట్రాబెర్రీ ఫేస్ మాస్క్ ఈ మాస్క్ చేయడానికి, కొన్ని స్ట్రాబెర్రీలను బాగా గ్రైండ్ చేసి, అందులో ఒక టీస్పూన్ తేనె కలపండి. తర్వాత ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి 15 నిమిషాల పాటు ఉంచి గోరువెచ్చని నీటితో బాగా కడిగేయాలి. తేనెలో యాంటీ-ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇది చర్మపు మలినాలు మరియు మొటిమలతో పోరాడటానికి సహాయపడుతుంది. 5) అరటి మరియు స్ట్రాబెర్రీ మాస్క్ 5) అరటి మరియు స్ట్రాబెర్రీ మాస్క్ ఈ మాస్క్ చేయడానికి, ముందుగా పండిన అరటిపండు మరియు స్ట్రాబెర్రీలను కలిపి పేస్ట్ చేయండి. తర్వాత ఆ పేస్ట్‌లో పెరుగు మరియు ముఖంపై 15 నిమిషాల పాటు ఉంచి, గోరువెచ్చని నీటితో బాగా కడిగేయండి. 6) స్ట్రాబెర్రీ మరియు లెమన్ ఫేస్ ప్యాక్ 6) స్ట్రాబెర్రీ మరియు లెమన్ ఫేస్ ప్యాక్ ఈ ఫేస్ ప్యాక్ చేయడానికి, స్ట్రాబెర్రీ ప్యూరీలో ఒక టీస్పూన్ నిమ్మరసం మిక్స్ చేసి పేస్ట్ చేయండి.

శ్రీచక్ర

శుక్రవారం నవంబర్28 2025



# సినిమా



## అఖండ 2.. హైప్ ఎక్కించే పనుల్లో థమన్..!




బాలకృష్ణ సినిమాలకు థమన్ మ్యూజిక్ అది రిపీటెడ్ గా కొనసాగుతుంది. తెర మీద బాలయ్య భారీ ఎలివేషన్స్ కు థమన్ మ్యూజిక్ విధ్వంసం ఫ్యాన్స్ కి గూస్ బంప్స్ అందిస్తుంది. ఈమధ్య కాలంలో బాలయ్య చేస్తున్న ప్రతి సినిమాకు థమనే మ్యూజిక్ ఇవ్వడం అది కూడా ది బెస్ట్ ఇవ్వడం లాంటివి జరుగుతున్నాయి. ఐతే అఖండ సినిమాతో ఈ ఇద్దరి కాంబినేషన్ కి ఒక క్రేజ్ ఏర్పడింది. ఆ సినిమాలో బిజిఎం కి ఏకంగా స్పీకర్లు బ్లాస్ట్ అయ్యాయని ఫ్యాన్స్ తెగ సంతోషపడ్డారు. థమన్ లీక్స్ ఫ్యాన్స్ కి ఫీస్ట్.. అఖండ 2 కి కూడా ఆ రేంజ్ ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని తెలుస్తుంది. ఐతే డిసెంబర్ ఫస్ట్ వీక్ లో రిలీజ్ అవబోతున్న అఖండ 2 సినిమా విషయంలో థమన్ ఇస్తున్న లీక్స్ ఫ్యాన్స్ కి ఫీస్ట్ అందిస్తుంది. లేటెస్ట్ గా తన సోషల్ మీడియాలో ఏం హై రా బాబు.. అంటూ అఖండ ఇంటర్వెల్ అని రాసుకొచ్చాడు. అంటే బోయపాటి శ్రీను మరోసారి అఖండ 2 ఇంటర్వెల్ తో గూస్ బంప్స్ స్టఫ్ ఇస్తున్నట్టు వెల్లడించాడు థమన్. బోయపాటి సినిమా.. అది కూడా బాలయ్య హీరోగా చేస్తున్నాడు అంటే మాత్రం ఆ లెక్క వేరేలా ఉంటుంది. ఈ ఇద్దరికి తోడు థమన్ కూడా తోడవడం హైప్ మరింత పెరిగింది. ఈ ఇయర్ ఆల్రెడీ డాకు మహారాజ్ సినిమాకు థమన్ అందించిన మ్యూజిక్ క్రేజీగా అనిపించింది. ఐతే అఖండ 2కి దానికి డబుల్ జోష్ ఇచ్చేలా మ్యూజిక్ ఉంటుందని తెలుస్తుంది. అఖండ 2 సినిమా పాన్ ఇండియా వైడ్ రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ప్రమోషన్స్ ఇప్పటికే మొదలు పెట్టిన మేకర్స్ ఈసారి బాలయ్య మాస్ స్టామినా నేషనల్ వైడ్ గా చూపించాలని ఫిక్స్ అయ్యారు. అఘోరాగా బాలయ్య పూనకాలు.. బాలకృష్ణ అఖండ 2 సినిమాలో సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తుంది. బాలయ్య డ్యుయల్ రోల్ తో మరోసారి ఫ్యాన్స్ కి పూనకాలు తెప్పించబోతున్నాడు. ముఖ్యంగా అఘోరాగా బాలయ్య చేసే బీభత్సం ఒక రేంజ్ లో ఉండబోతుందని తెలుస్తుంది. బాలకృష్ణ సినిమా అంటే చాలు థమన్ కూడా ఊగిపోయే రేంజ్ లో మ్యూజిక్ ఇవ్వడం అలవాటు చేసుకున్నాడు. అఖండ 2 ఇంటర్వెల్ గురించి ఏం హైప్ రా బాబు అంటూ థమన్ చేసిన ఎక్స్ లో కామెంట్ నందమూరి ఫ్యాన్స్ కి సూపర్ హై ఇచ్చింది. మరి సినిమాపై థమన్ ఎక్కిస్తున్న ఈ హైప్ అంతా డబుల్ జోష్ ఇచ్చేలా సినిమా ఉంటుందేమో చూడాలి. బాలయ్య బాబు అఖండ 2 తర్వాత తన 111వ సినిమాను గోపీచంద్ మలినేని డైరెక్షన్ లో చేస్తున్నాడు. ఈ సినిమా కూడా పాన్ ఇండియా రిలీజ్ ఉంటుందని తెలుస్తుంది

## ధనుష్‌తో 'అమరన్' రిపీట్...!



గత ఏడాది కోలీవుడ్ నుంచి వచ్చిన 'అమరన్' సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన అమరన్ సినిమాను కమల్ హాసన్ నిర్మించాడు. ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించాడు. ఒక బయోపిక్ ను అది కూడా ఒక ఆర్మీ ఆఫీసర్ బయో పిక్ ను ఇంత చక్కగా, కమర్షియల్ ఎలిమెంట్స్ మరీ ఎక్కువ కాకుండా నేచురల్‌గా తీశాడు అంటూ దర్శకుడిపై ప్రశంసలు కురిపించారు. కేవలం తమిళ్, తెలుగు భాషల్లోనూ కాకుండా అమరన్ సినిమా అన్ని భాషల్లోనూ మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో దర్శకుడు రాజ్ కుమార్ పెరియ సామి కి వరుస ఆఫర్లు వచ్చినట్లు తమిళ మీడియాలో కథనాలు వచ్చాయి. కానీ ఆయన మాత్రం ఆచితూచి తన తదుపరి సినిమా విషయంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సాయి పల్లవి హీరోయిన్‌గా.. 2017లో రంగూన్ సినిమాను తీసిన రాజ్ కుమార్ పెరియసామి దాదాపు ఏడు ఏళ్ల గ్యాప్ తర్వాత 'అమరన్' సినిమాతో వచ్చాడు. తదుపరి సినిమా వెంటనే ఉంటుందని అనుకున్నప్పటికి ఆలస్యం అయింది. అమరన్ సినిమా వచ్చి ఏడాది దాటింది. అయినా ఇప్పటి వరకు ఈ దర్శకుడు కొత్త సినిమాను ప్రకటించలేదు. ఎట్టకేలకు ఈయనకు ధనుష్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించిందనే వార్తలు వస్తున్నాయి. ధనుష్ హీరోగా రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఒక సినిమాకు ఏర్పాట్లు జరుగుతున్నట్లుగా గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌గా సాయి పల్లవిని ఎంపిక చేశారని తెలుస్తోంది. అమరన్ సినిమా కోసం రాజ్ కుమార్ పెరియసామి, సాయి పల్లవి కలిసి వర్క్ చేసిన విషయం తెల్సిందే. అందుకే వీరిద్దరిది హిట్ పెయిర్‌గా ఇప్పటికే మంచి పేరు దక్కిన విషయం తెల్సిందే. ధనుష్ హీరోగా రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో... అమరన్ సినిమా హిట్ నేపథ్యంలో ఆ కాంబో రిపీట్ కాబోతున్న నేపథ్యంలో సహజంగానే అంచనాలు భారీగా ఉంటాయి. పైగా అమరన్ కాంబోతో హీరో ధనుష్ కలిస్తే మరింత గొప్పగా సినిమా ఉంటుంది అనేది సినీ విశ్లేషకుల అభిప్రాయం. విభిన్న చిత్రాలను తీస్తున్న దర్శకుడు రాజ్ కుమార్ మరోసారి ధనుష్ కోసం ఏకంగా ఏడాది పాటు వెయిట్ చేసి మరీ ఒక మంచి కథను రెడీ చేసినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. త్వరలోనే సినిమాను అధికారికంగా ప్రకటించి, వచ్చే ఏడాది ఆరంభంలోనే షూటింగ్ ప్రారంభించే విధంగా ప్లాన్ చేస్తున్నట్లుగా కోలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ధనుష్ ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా ఈ సినిమా కాస్త ఆలస్యం అయ్యే అవకాశాలు లేకపోలేదు అని ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరోసారి రౌడీ బేబీ సాంగ్ కావాలి ఒక వైపు అమరన్ సినిమా కోసం రాజ్ కుమార్, సాయి పల్లవి కలిసి వర్క్ చేయగా, మరో వైపు మారి 2 సినిమా కోసం ధనుష్ తో కలిసి సాయి పల్లవి వర్క్ చేసిన విషయం తెల్సిందే. మారి 2 సినిమా ఫలితంతో సంబంధం లేకుండా ఆ సినిమాలోని రౌడీ బేబీ పాట ఏ స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకుందో తెలిసిందే. 2018లో వచ్చిన ఆ సినిమాలోని పాట ఇప్పటికీ యూట్యూబ్‌తో పాటు అన్ని చోట్ల మారుమ్రోగుతూనే ఉంది. ఆ పాటలో సాయి పల్లవి డాన్స్, ధనుష్ లుక్, అన్ని కూడా భలే సెట్ కావడంతో పాట సూపర్ హిట్ అయింది. ఇప్పుడు అలాంటిదే మరోటి పాట పడితే బాగుంటుందని అభిమానులు కోరుకుంటున్నారు. మరి దర్శకుడు రాజ్ కుమార్ పెరియాసామి ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు అనేది చూడాలి. ధనుష్ నేడు తేరే ఇష్క్ మే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మరిన్ని సినిమాలు ఆయన నుంచి రాబోతున్నాయి. 2026 చివరి వరకు రాజ్ కుమార్ దర్శకత్వంలో ధనుష్, సాయి పల్లవిల మూవీ పూర్తి అయ్యి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.






## 8 గంటల పనిదినం వెనక కష్టం చెప్పిన కీర్తి



ఈరోజుల్లో 8గంటల పనిదినం గురించి దేశవ్యాప్తంగా అన్ని సినీపరిశ్రమల్లో విస్తృతంగా చర్చ సాగుతోంది. దీపిక పదుకొనే కేవలం 8గం.ల పని దినం కారణంగా రెండు పెద్ద అవకాశాల్ని కోల్పోవడంతో ఈ చర్చకు మరికాస్త ప్రాధాన్యత పెరిగింది. అయితే ఎనిమిది గంటల పనిదినం లేదా 9-6 జాబ్ గురించి నటి కీర్తి సురేష్ ని ప్రశ్నిస్తే, తను ఇచ్చిన జవాబు నిజంగా ఆశ్చర్యపరుస్తోంది. నిజానికి తాను 24గంటల షిఫ్ట్ పని చేస్తానని కీర్తి సురేష్ అన్నారు. 9-6 షిఫ్ట్... 9-9 షిఫ్ట్.. 9-2 షిఫ్ట్ కూడా తనకు అలవాటు అని తెలిపారు. నిజానికి నేను 'మహానటి' షూటింగ్ చేసేప్పుడు ఒకేసారి ఐదు సినిమాలకు పని చేసాను. అజ్ఞాతవాసి, సామి 2, సర్కార్, పందెంకోడి 2 (సందకోడి2), వీటితో పాటు మహానటి సినిమా చేసాను. చాలామందికి ఎనిమిది గంటల పని దినం అంటే అర్థం కావడం లేదు. దీని గురించి తెలుసుకోవాల్సింది చాలా ఉంది. వాస్తవానికి 9కి మేకప్ తో ఆర్టిస్టు రెడీ అవ్వాలంటే 7గంటలకే సెట్లో ఉండాలి. ఆర్టిస్టు 6 గంటలకు బయల్దేరితేనే సెట్ కి రాగలడు. అలా రావాలంటే, 5 గంటలకు నిద్ర లేచి రెడీ అవ్వాలి. 6 గంటలకు ప్యాకప్ చెబితే, మేకప్ రిమూవ్ చేసి ప్రయాణించి ఇంటికి వెళ్లడానికి అదనంగా మరో గంట పడుతుంది. 9-6 పని అంటే ఇంత ఉంటుంది.. అని కీర్తి డీటెయిలింగ్ ఇచ్చారు. ఇది కేవలం ఆర్టిస్టు వరకే, టెక్నీషియన్లు, లైట్ మెన్లు వీరంతా ఆర్టిస్టులు సెట్ కి రాకముందే అక్కడ ఉండాలి. ఆర్టిస్టులు వెళ్లిపోయిన తర్వాత సెటప్ మొత్తం సర్దుకోవడానికి చాలా సమయం పడుతుంది. అంటే వాళ్లు ఎంత అదనపు సమయం పని చేయాలో, ఎంతగా వేచి చూడాలో ఆలోచించండి! అని కీర్తి సురేష్ సినిమా కష్టాల గురించి మాట్లాడారు. 'మహానటి' చిత్రీకరణ సమయంలో మరో నాలుగు సినిమాలతో తాను 24 బై 7 కాల్షీట్లను మ్యానేజ్ చేసానని తెలిపారు. సహజంగా మనిషికి 8గంటల నిద్ర అవసరం. కానీ మాకు అంత నిద్ర ఎక్కడ కుదురుతుంది. 5గంటలు నిదురపోవడం కూడా గగనం. సాయంత్రం 8గం.లకు ఇంటికి చేరితే ఆ తర్వాత ఒక గంట వర్కవుట్ల కోసం, అర్థగంట షవర్ కింద సరిపోతుంది. 11- 11.30 పీఎం మధ్య నిదురపోతే మళ్లీ 5గంటలకే నిద్ర లేవాలి అని ఆర్టిస్టు రోజువారీ సైకిల్ గురించి కీర్తి వర్ణించిన తీరు నిజంగా కళాకారుల కష్టానికి అద్దం పట్టింది. తెలుగు తమిళంలో 9-6 పని చేస్తారు కానీ, మలయాళం, హిందీలో 12గంటలు వర్క్ షెడ్యూల్ ఉంటుందని కూడా కీర్తి వెల్లడించారు. 'రివాల్వర్ రీటా' విడుదల ప్రచారంలో బిజీగా ఉన్న కీర్తి ఈ విషయాలన్నిటినీ చెప్పారు. కీర్తి నటించిన రివాల్వర్ రీటా ఈనెల 28న విడుదల కానుంది.

## సంక్రాంతికి ఆ సినిమా డౌటేనా..?

పొంగల్ కి చాలా సినిమాలు రిలీజ్ ప్లాన్ చేసుకున్నాయి. స్టార్ సినిమాలతో పాటు మీడియం రేంజ్ హీరోలు, యువ హీరోల సినిమాకు ఈ ఫైట్ కి రెడీ అవుతున్నాయి. ఆల్రెడీ సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ తో పాటు రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ రిలీజ్ లాక్ చేశారు. ఆ సినిమాతో పాటు మాస్ మహారాజ్ రవితేజ ఫ్యామిలీ ఎంటర్టైనర్ భర్త మహాశయులకు విజ్ఞప్తి కూడా రిలీజ్ ఫిక్స్ చేశారు. ఈ సినిమాలతో పాటు నవీన్ పొలిశెట్టి అనగనగా ఒక రాజు కూడా రిలీజ్ అవుతుంది. సామజవరగమన తర్వాత రామ్ అబ్బరాజు ఐతే ఇదే లైన్ లో శర్వానంద్ నారి నారి నడుమ మురారి సినిమా రిలీజ్ కూడా సంక్రాంతికే అనౌన్స్ చేశారు. ఏకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో అనీల్ సుంకర ఈ సినిమా నిర్మిస్తున్నారు. సామజవరగమన తర్వాత రామ్ అబ్బరాజు ఈ మూవీ డైరెక్ట్ చేశారు. ఐతే ఈ సినిమాను సంక్రాంతికి రిలీజ్ చేస్తున్నట్టు పోస్టర్స్ వదిలారు. కానీ చూస్తుంటే ఇది సంక్రాంతి రేసు నుంచి తప్పుకునేలా ఉంది. ఎందుకంటే పొంగల్ ఫైట్ ఈసారి భారీగా ఉండబోతుంది. అంతేకాదు శర్వానంద్ బైకర్ సినిమా డిసెంబర్ 6న రిలీజ్ అవుతుంది. ఆ సినిమా రిలీజైన నెల 15 రోజుల్లో మరో సినిమా అంటే రెండు వెంట వెంట నెలల్లో రెండు సినిమాలు రిలీజ్ ఎందుకనే భావనతో కూడా నారి నారి నడుమ మురారి సినిమాను వాయిదా వేసే ప్లాన్ లో ఉన్నారట. ఈ సినిమా జనవరి మిస్సైతే సమ్మర్ కి షిఫ్ట్ అవుతుందని టాక్. రామ్ అబ్బరాజు సామజవరగమన స్టైల్ లోనే నారి నారి నడుమ మురారి సినిమా తెరకెక్కించారని తెలుస్తుంది. శర్వానంద్ చివరగా మనమే సినిమాతో.. ఈ సినిమాలో శర్వానంద్ సరసన సాక్షి వైద్య, సంయుక్త మీనన్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. శర్వానంద్ చివరగా మనమే సినిమాతో వచ్చాడు. ఆ సినిమా రిజల్ట్ కూడా డిజప్పాయింట్ చేసింది. ఐతే బైకర్ తో మాత్రం కచ్చితంగా సక్సెస్ టార్గెట్ పెట్టుకున్నాడు శర్వానంద్. ఇండియన్ స్క్రీన్ మీద బైక్ రేస్ బ్యాక్ డ్రాప్ లో వచ్చిన సినిమాలు చాలా తక్కువ. అందుకే ఈ సినిమా ఎక్స్ పీరియన్స్ కచ్చితంగా ఆడియన్స్ ని థ్రిల్ అయ్యేలా చేస్తుందని అంటున్నారు. సో బైకర్ ఒక క్రేజీ అటెంప్ట్ కాగా శర్వానంద్ ఎంటర్టైనర్ యాంగిల్ లో నారి నారి నడుమ మురారి చేస్తున్నాడు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**